ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 05-03-2026 పేజీలు : 16



## కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

మొన్న కె.ఎం. గౌరీష్... ఇప్పుడు మన్నె రాజు కాంగ్రెస్ గూటికి

6 పేజీలో...

యుద్ధ ప్రాతిపదికన సింగూరు డ్యామ్ సేఫ్టీ

# పనులను పూర్తి చేయాలి

అందోల్ మార్చి 4( విజన్‌ఆంధ్ర ప్రతినిధి )సంగారెడ్డి జిల్లా సింగూర్ ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తిచేయాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు బుధవారం రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆదేశం.రాష్ట్ర సచివాలయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు,ఈ ఎన్ సి లు , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు.డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని

- పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల ణూ= లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక ను సమర్పించాలి
- ఉగాది లోగా పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులకు శంకుస్థాపన చేయాలి
- సింగూరు ప్రాజెక్టు సుందరీకరణ, ప్రాజెక్టు పరిరక్షణ పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలి



5 పేజీలో...

## నిజాంపేట్‌లో 13 ఎకరాల లావణి ప్రభుత్వ భూమికి 5 కోట్ల టోకెన్

-భారీ అక్రమాల ప్రయత్నం జరుగుతోందని ఆకుల సతీష్ ఆరోపణ

- ఎమ్మార్వోకు లిఖిత ఫిర్యాదు



6 పేజీలో...

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్

6 పేజీలో...

## భూ వివాదంలో మహిళ ఆత్మహత్యాయత్నం

-ఘటనపై ఏసీపీ విచారణ...

ముత్తారం,మర్చి 03(విజన్ ఆంధ్ర) : బుధవారం ముత్తారం మండలంలోని కాసార్లగడ్డ గ్రామంలో భూవివాదం నేపథ్యంలో మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ విచారణ చేపట్టారు.

గ్రామంలో రామాలయ నిర్మాణం విషయంలో నెల రోజులుగా వివాదం కొనసాగుతోంది.కొన్ని ఏండ్లుగా అక్కడ నివాసం ఉంటున్న కేతిరి లక్ష్మి,సారయ్య కుటుంబం స్థలాన్ని ఖాళీ చేయాలని కొందరు ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.సోమవారం రాత్రి ఇరు వర్గాల మధ్య గొడవ జరగగా లక్ష్మికి గాయాలయ్యాయి.

తమ ఇంటిని కూలగొట్టి దాడి చేశారని మనోవేదనతో లక్ష్మి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.దాంతో అంబులెన్స్ లో ఆమెను గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఘటనపై నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై ఏసీపీ రమేష్ విచారణ చేపట్టి వివరాలు సేకరించారు.

మొక్కజొన్న రక్షణకై వేసిన

## విద్యుత్ తీగలకు తగిలి వ్యక్తి మృతి



నిర్మల్, మార్చ్ 4. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ ( ష ) గ్రామంలో మంగళవారం నాడు అడవి పందుల రక్షణకై బైండింగ్ వైర్ తో విద్యుత్ కంచె ఏర్పాటుచేసిన వ్యక్తి కాయితీ రవీందర్ రెడ్డి మరునాడు బుధవారం ఉదయం మర్చిపోయి విద్యుత్ తీగలకు తగిలి దుర్మరణం పాలయ్యారు

## గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన సీపీ

16 పేజీలో...

# స్వయం పాలనతో బాధ్యతలు తెలుస్తాయి..

## - మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య



కుకునూరుపల్లి, మార్చి 04,విజన్ ఆంధ్ర : విద్యార్థులు స్వయం పరిపాలనతో తమ బాధ్యతలను తెలుసుకుంటారని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ఎంఈఓ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా మనోహర్, ఎంఈఓ గా ఆదర్శణ, ప్రధానోపాధ్యాయురాలుగా చిన్మయి, ఉపాధ్యాయులుగా, ప్రణవి, లాస్య, సాయికృష్ణ, శివకుమార్, భానుప్రకాష్ ,ప్రణీత్ అటెండర్ గా రక్షిత్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, సిఆర్పి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 4( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన సేరి వేదవతికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 19,500 రూపాయల చెక్కును అలంపూర్ శాసనసభ్యులు విజయుడు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# మల్యాల మండలంలో వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం



మల్యాల, మార్చి 04 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రోజున పంచాయతీ వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీఓ స్వామి మరియు ఎంపీఓల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 4 నుండి మార్చి 8వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయి.

గొల్లపల్లె, రాజారం సహా మండలంలోని పలు గ్రామాల వార్డు సభ్యులు, కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర, వారి విధులు మరియు బాధ్యతలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశమని అధికారులు వెల్లడించారు.

# వరంగల్ మిర్చి మార్కెట్ లో హమాలీల చేతివాటం

-రైతుల మిర్చి పక్కదారి

-నిలువునా దోపిడీకి గురవుతున్న రైతులు

-మిర్చి మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం

-పట్టించుకునే వారే కరువు





వాజేడు,మార్చి4(విజన్ ఆంధ్ర): అన్నదాతలు ఆరుకాలం కష్టపడి పండించిన పంట మిర్చి బస్తాలతో వరంగల్ ఏనుమాముల మార్కెట్ కు పంపిస్తే కనీసం ఆ మిర్చి బస్తాలకు రక్షణ కరువైంది. "కంచే చేను మేసినట్లు"అన్న చందంగా ఉంది. వరంగల్ మార్కెట్ లో హమాలీల తీరు.. రైతులు పండించిన పంటను కాపాడాల్సిన వారే చేతివాటం చూపిస్తుంటే.. మరి రైతులు ఏం...చేయాలి? ఎవరితో చెప్పుకోవాలి..? అక్రమార్కులను అడ్డుకోవాల్సిన మార్కెట్ అధికారులే హమాలీలకు కొమ్ము కాస్తే ఇక రైతుల పరిస్థితి ఏంటి..? ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద మిర్చి మార్కెట్ ఏనుమాముల మిర్చి మార్కెట్.. ఈ మార్కెట్ లోనే మిర్చి యార్డులో హమాలీలు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులు మార్కెట్ కు తెచ్చిన మిర్చి బస్తాలను కొనుగోలుదారులు సరుకు పరిశీలన పేరుతో బస్తాకోస్తే చాలు హమాలీలు ఎగబడి చేతికందినంత సరకు లాక్కుంటున్నారు. ఇక్కడ కొనుగోలుదారులు ఒక్క బస్తానే కోయట్లేదు. వాళ్లకి ఇష్టం వచ్చినన్ని బస్తాలు.. కోసి శాంపిల్ చూస్తున్నారు. కాంటాల సమయంలో బస్తాలను కుట్టి కాంట వేయాల్సిన హమాలీలు కొందరు పాయింట్లపై లుంగీ కట్టుకొని.. ఆ లుంగీలో నిండిన కాడికి మిర్చి వేసుకొని బస్తాల్లో నింపుకొని ఏకంగా మార్కెట్ బయటే మరో కాంటా నిర్వహిస్తున్నారు. ఈ సీజన్ లో మిర్చి మార్కెట్ ధరలు ఓ మాదిరిగా ఉండడంతో ఈ లెక్కన ఒక్కరోజు హమాలీలు చేతివాటం తీరు లక్షలు.. మిర్చి రైతులు నష్టం వాటిల్లుతున్నట్లు తెలుస్తుంది. మార్కెట్ లో సరకు గోల్ మాల్ వ్యవహారం చాలా కాలంగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. కొనుగోలుదారులు మిర్చి బస్తా కోస్తే.. రైతులు కళ్ళముందే హమాలీలు ఆ మిర్చి బస్తాలోని సరకు తమ లుంగీ లలో వేసుకుని వెళుతుంటే రైతులు ఎవరికీ చెప్పాలి? ఏం చేయాలి? ఎవరు పట్టించుకుంటారు..? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాక్కున్న సరుకును ద్విచక్ర వాహనాలు, ఆటోలలో గేట్ దాటించి, మార్కెట్ ఎదురుగానే కాంటాలు పెట్టి మరి లావాదేవీలు నిర్వహిస్తుండడం గమనార్హం.. హమాలీలు ఈ రకంగా రైతులను దోపిడికి గురి చేయడం వెనుక మార్కెట్ అధికారుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాదనలు తీవ్రంగా ఉన్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపై వరంగల్ ఏనుమాముల మార్కెట్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు

# పోచమ్మ గుడికి పునః వైభవం తీసుకొస్తా ...

## - కార్పొరేటర్ పత్తి పక్కృతి వెంకటేష్

నస్పూర్, మార్చి 04, విజన్ ఆంధ్ర : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నస్పూర్ పరిధిలోని (కృష్ణ కాలనీ) మూడో డివిజన్ కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్ ఆధ్వర్యంలో రానున్న ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా భక్తులతో (జాతర) రద్దీగా ఉండే డౌన్ పోచమ్మ గుడికి చాలా కాలంగా సరియైన రోడ్డు మార్గం లేక ఇబ్బంది పడుతున్న కృష్ణ కాలనీ ప్రజలు, భక్తుల కోసం 2 రోడ్డు మార్గాలు బాగు చేయించడం జరిగిందని, ఒకటి ప్రవేట్ ఇండ్ల పక్కన నరేందర్ ఇంటి వద్ద నుండి ఒక రోడ్డు మార్గం, రెండో రోడ్డు మార్గం సింగరేణి క్వార్టర్స్ వద్ద నుండి బాగు చేయించడం జరిగిందని, అనంతరం కురుమ వాడ వద్ద రోడ్డు పక్కన ఉన్న పిచ్చి చెట్లను తొలగించడం జరిగిందని, ప్రభుత్వ స్కూల్ లో చదువుకునే పిల్లల భద్రత కోసం ఇరువైపులా పిచ్చి చెట్లను తొలగించి విష సర్పాలు, తేళ్లు సంచరించకుండా చేయడం జరిగిందని, డౌన్ పోచమ్మ గుడి గత 20 సంవత్సరాల నుండి ఉన్న సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు, భక్తులు సంతోషం వ్యక్తం



చేయడం జరిగింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్లో ఉన్న ఆలయాలను దశలవారీగా తన సొంత ఖర్చులతో అలంకరణ చేయిస్తున్నటువంటి కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్ కి కృష్ణ కాలనీ ప్రజలు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరపు రాజు, కాంట్రాక్టర్ రమేష్, రాగిడి రాజు, ఎండి నాసర్, మోతే కనకయ్య, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా న్యూరో సైకియాట్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అచ్చంపేటలో ఈనెల 8న మానసిక ఆరోగ్యం పై శిబిరం

అచ్చంపేట మార్చి 4 ( విజన్ ఆంధ్ర) : మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ, వ్యసనాల నుంచి విముక్తి కల్పించే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన భరోసా న్యూరో సైకియాట్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన అచ్చంపేట పట్టణంలో ప్రత్యేక శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఆసుపత్రి చైర్మన్ ఉదయ్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుత కాలంలో మద్యం, డ్రగ్స్, మొబైల్ వినియోగం, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలు యువతతో పాటు పెద్దల్లో కూడా పెరుగుతున్నాయి. అలాగే కోపం, ఆందోళన, నిద్రలేమి, తలనొప్పి, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు రోజురోజుకూ అధికమవుతున్నాయి. ఈ సమస్యలకు నిపుణుల ద్వారా సరైన మార్గదర్శకం మరియు చికిత్స అందించేందుకు ఈ శిబిరం ఉపయోగపడనుంది.




వ్యసనాల నుంచి బయటపడటానికి సహాయపడే రూ.499 విలువైన పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. "భరోసా మీతో ఉంటే భయం అవసరం లేదు" అనే నినాదంతో ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపే కార్యక్రమంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

అచ్చంపేట ప్రాంత ప్రజల సౌకర్యార్థం అచ్చంపేట పట్టణంలో గరుడ క్లినిక్, లో కన్సల్టేషన్ ఫీజు కేవలం ?300 మాత్రమే నిర్ణయించారు. ఈ అవకాశాన్ని అచ్చంపేట నియోజకవర్గ పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

ప్రారంభ దశలోనే సరైన చికిత్స తీసుకుంటే మానసిక సమస్యలను పూర్తిగా అధిగమించవచ్చని నిపుణులు పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమని, సమస్యలను దాచిపెట్టకుండా ముందుకు వచ్చి చికిత్స పొందాలని వారు పిలుపునిచ్చారు.

# గొంతులో ఇరుక్కున్న పెన్ క్యాప్



నస్పూర్, మార్చి 04, విజన్ ఆంధ్ర : మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ కు చెందిన 16 సంవత్సరాల నిఖిల్ అనుకోకుండా పాఠశాలలో పెన్ క్యాప్‌ను మింగడం జరిగింది. అది కాస్త గొంతులో ఇరుక్కపోయి శ్వాసకు ఇబ్బంది కలగడంతో పాఠశాల సిబ్బంది నిఖిల్ తల్లిదండ్రులకు తెలియజేయగా ఉటావుటిన మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. నిఖిల్ ని పరీక్షించిన డాక్టర్ ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుక్కున్న పెన్ క్యాప్ ను అత్యంత చక చక్యంగా బయటకు తీయడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకొని డాక్టర్ నవీన్ ఆడెపు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ ఆడెపు మాట్లాడుతూ... గొంతులో పెట్టుకుని ఎటువంటి వస్తువులతో ఆటలు ఆడ కూడదని, అది ప్రాణానికే ముప్పు అని పిల్లల దగ్గర ఎటువంటి అపాయకరమైన వస్తువులు ఉంచకూడదని తల్లిదండ్రులకు డాక్టర్ సూచన చేశారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి కార్పొరేట్ హాస్పిటల్ లో జరిగే ఖరీదైన వైద్యం, ఇప్పుడు మన మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా దొరుకుతుందని ఆయన అన్నారు.

# దౌల్తాబాద్‌లో హెచ్ఐవి

## -ఎయిడ్స్, టిబి నియంత్రణపై కళాజాత అవగాహన



దౌల్తాబాద్, మార్చ్4(విజన్ ఆంధ్ర): జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం సహకారంతో స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టు కింద హెచ్ఐవి ఎయిడ్స్ మరియు టిబి నియంత్రణపై అవగాహన కార్యక్రమం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ ఉప్పలయ్య ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కనకదుర్గ కళా సమితి భుజంగం పొన్నాల బృందం కళాజాత ప్రదర్శనతో ప్రజలను చైతన్యపరిచింది.ఈ అవగాహన కార్యక్రమంలో కళాకారులు ఆటపాటలతో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా సోకుతుందో, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో వివరించారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, బాధితుల పట్ల ఎటువంటి వివక్ష చూపకూడదని సూచించారు. సుఖవ్యాధులు ఉన్నవారు సమీప సురక్షా కేంద్రాలను సంప్రదించాలని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా వీ పీ టీ సీ టీ సెంటర్‌కు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.టిబి సోకిన ప్రతి వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పూర్తి స్థాయి చికిత్స పొందాలని, మధ్యలో మందులు ఆపకూడదని అవగాహన కల్పించారు. సమాజంలో అపోహలు తొలగించి, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధులను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భుజంగం, దాసు, కృష్ణ, నిర్మల పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ అనురాధ రమేష్, ఉపసర్పంచ్ బాలకృష్ణతో పాటు పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు. మెదక్ స్కోప్ స్వచ్ఛంద సంస్థ డిఆర్పి సుష్మిత, సూపర్వైజర్ జ్యోతి, సి.ఎల్.డబ్ల్యూ పి.మమత, ఆశా వర్కర్లు బాలమణి, అంగన్వాడి టీచర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...

## సర్పంచ్ చింతరెడ్డి పద్మ...

విజన్ ఆంధ్ర :శంకరపట్నం: విదేశీ రేపిస్ట్ జెఫ్రీ ఎఫిస్టిన్ కేంద్ర ప్రభుత్వంలోని బాధ్యతగల మంత్రి హర్దీప్ సింగ్ తో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మద్దతు ఉందని, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పిలుపుమేరకు గ్రామంలో మహిళల సంతకాలు సేకరించినట్లు గ్రామ సర్పంచ్, శంకరపట్నం మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత రెడ్డి పద్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడారు. పిల్లలను మానసికంగా లైకంగా వేధించిన విదేశీ రేపిస్ట్ జెఫ్రీ ఎఫిస్టిన్ కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మంత్రి హర్దీప్ సింగ్ పూరి మద్దతు పలకడానికి వ్యతిరేకిస్తూ మహిళ సోదరీమణుల సంతకాలను సేకరించి, చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్క లంభా, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతి రెడ్డి పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య



ప్రసన్న, మానకొండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాజేశ్వరి, జ్యోతి కవిత, గ్రామ మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్పల్లిలో రంగుల హోరు... ఘనంగా హోలీ సంబరాలు

మర్పల్లి మార్చ్ 04 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి కేంద్రంలో హోలీ పండుగను బుధవారం గ్రామ యువత , పెద్దలు, మహిళలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామ వీధుల్లో రంగుల హోరు కనిపించింది. చిన్నారులు, యువకులు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, సంగీత బృందాల నడుమ నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో సంబరాల్లో మునిగిపోయారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

ప్రత్యేకంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీజే పాటలకు యువకులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేయగా, గ్రామస్తులు ఆ ఉత్సాహాన్ని ఆస్వాదించారు. సంప్రదాయబద్ధంగా హోలీ దహనం కార్యక్రమం సోమవారం నిర్వహించి చెడును దహనం చేసి మంచిని ఆహ్వానించే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మడుగు రామేశ్వర్ వేడుకల్లో పాల్గొని యువతతో కలిసి హోలీ ఆడటం ఆకర్షణగా నిలిచింది. గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవం వంటి విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో శాంతి, సామరస్యాలు



కొనసాగాలని ఆకాంక్షించారు.మహిళలు, పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత అందం చేకూర్చారు. ఈ సంబరాల్లో ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, మాజీ ఎంపిటిసి శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి నాగేష్, సర్వేష్, నర్సింలు యాదవ్, అంతు గారి మధుసూదన్ రెడ్డి, వడ్ల వెంకటేశం, పంతులు బావి శ్రీను, తిరుపతి, ఉగెల్లి రవీందర్ రెడ్డి, బక్క మహిపాల్, పబ్బే వసంత్, బబ్లు, పసుల మారుతి, తక్కలి శేఖర్, నీలి శ్రీకాంత్, వినోద్ సామి, జైపాల్ రెడ్డి, గ్రామ యువకులు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా మండే మెలిగే పండుగ

మంగపేట మార్చి 3 విజన్ ఆంధ్ర : మంగపేట మండలం రాజపేట వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ జాతర మొదటిరోజున మండె మెలిగే పండగ ను ఆదివాసీ పూజారులు వడ్డెలు మంగళవారం తెల్లవారుజామున (తెల్లవారితే బుధవారం) ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. అందులో భాగం గా ఉదయం నాగులమ్మ ఆలయానికి ముందు తోరణ స్తంభాలను నిలిపి, పసుపు కుంకుమలతో అలంకరించిన గడప ను ప్రతిష్టించారు. అనంతరం వేప, మామిడి మండలతో కట్టిన దండను పూజారులు వడ్డెలు మరియు ఆదివాసీ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి తోరణాన్ని కట్టారు. అనంతరం గోదావరి జలాలతో శుద్ధి చేసిన నాగులమ్మ కు చెందిన అడారాలను(కుండలు) పసుపు కుంకుమ తో అలంకరించి ధూపం వేసి పూజలు చేసారు. అనంతరం నాగులమ్మ అమ్మవారికి చెందిన డాలు గుడ్డలకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వాటిని డోలు వాయిద్యాల నడుమ ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఆడించారు. సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి గర్భాలయం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసి తిరిగి రాత్రి 8:30గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తెల్లవారు ఝామున మండె మెలిగె కార్యక్రమాన్ని ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలతో



నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్ , మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కొండ చెంచయ్య, మద్దెల అంజయ్య ,జబ్బ రవి,గుండం పురుషోత్తం, చౌలం కృష్ణమూర్తి, కొమరం అశోక్, బొగ్గం సర్వేశం, వాసం సారంగపాణి, గొప్ప సమ్మారావు, మల్లికార్జున రావు, కొమరం. రామనాథం, కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.వఅస

## ఘనంగా హోలీ ఉత్సవాలు



**శంకర్ పల్లి లో హోలీ ఉత్సాహాలలో పాల్గొన్న మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బి శ్రీధర్**

శంకర్ పల్లి, మార్చి 03(విజన్ ఆంధ్ర ): హోలీ పండుగ సందర్భంగా శంకర్ పల్లి పట్టణంలోని గణేష్ నగర్ జిల్లా సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు,శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బి శ్రీధర్ హోలీ వేడుకలలో పాల్గొని యూవకులను ఉత్సాహపరుస్తూహోలీ వేడుకలలో పాల్గొని పలువురి ఆకర్శించారు, ఈసందర్భంగా బి శ్రీధర్ మాట్లాడుతు తన ప్రజల మధ్య హోలీ వేడుకలు చేసుకోవడం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు,ఈకార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రాము, భూపాల్, పాండు, రాకేష్, మహేష్, తోపాటు మహిళలు యూవత అధిక సంఖ్యలో హోలీ వేడుకలో పాల్గొన్నారు

## శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



అలంపూర్ మార్చి 04 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూలు యాజమాన్యం కరస్పాండెంట్ మల్లికార్జున్, ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాత, నూతన టీచర్లను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ పాత్రగా బి.సౌమ్య, డీ.ఈ.వో రవీంద్ర,ఎం.ఈ.ఓ గా త్రివేణి, కరస్పాండెంట్ గా మునవర్, హెడ్మాస్టర్ గా జ్యోతి , ఉపాధ్యాయులుగా సుచరిత, నీలాంబరి, వాణి, అరవింద్, నంద వర్ధన్, జుబేరియా, కార్తీక్, తిరుమలేష్, యుగేందర్, శివకృష్ణ, త్రివేణి, కీర్తి, స్వాతి, ఐశ్వర్య, వరుణ్, లీల, ఉమా, మధు శ్రీకాంత్, అవినాష్, తరుణ్ కుమార్, ఉల్లిగప్ప, వంశీశ్వర్, దీక్షిత్, ఊహ, ఎస్ దని, రక్షిత, ధరంజి,వ్యాయామ ఉపాధ్యాయుడిగా శివకృష్ణ, శ్రీకాంత్, శివరాజు, పాల్గొనడం జరిగింది.

## కారేపల్లిలో ఘనంగా హోలీ వేడుకలు

**-- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు ....**

**-బీసీ కాలనీలో రంగులు పూసుకుంటున్న యువకులు...**

కారేపల్లి,మార్చి 04(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల పరిధిలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుండే యువకులు రంగులు చేత పట్టి హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఒకరినొకరు రంగులు పులుముకుంటూ సందడి చేశారు.మరి కొంతమంది యువకులు కోడిగుడ్లు,ఇంజన్ ఆయిల్ వంటివి తలపై పోసుకుంటూ,గుడ్లను కొట్టుకుంటూ వేడుకలను జరుపుకున్నారు.చిన్న పెద్ద వయసు సంబంధం లేకుండా అనేకమంది ఈ వేడుకలలో పాల్గొని సందడి చేశారు.బీసీ కాలనీలోని యువకులు రంగులు పూసుకొని భాజా భజంత్రీలతో ప్రధాన కూడలిలో సందడి చేస్తూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మావోయిస్టు స్థూపం నేలమట్టం

## 40 అడుగుల మావోయిస్టు స్మారక స్థూపాన్ని ధ్వంసం చేసిన భద్రతా బలగాలు

చర్ల, మార్చి 4 (విజన్ ఆంధ్ర): చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కోంటా లో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ప్రతాప్‌గఢ్ సెక్టార్ మరియు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) రాజేష్ పాండే మార్గదర్శకత్వంలో, 217/ బిఎన్ కమాండెంట్ విజయ్ శంకర్ నేతృత్వంలోని సీ/217 బి/ఎన్ మరియు కిష్టారామ్ పోలీస్ పార్టీ సంయుక్తంగా రెండు మావోయిస్టు స్మారక చిహ్నాలను విజయవంతంగా కూల్చివేసాయి. కూల్చివేసిన నిర్మాణం 40 అడుగుల ఎత్తైన స్మారక చిహ్నం, మొదట 2018 అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్మించబడింది మరియు దానిపై మావోయిస్టుల టేట్ భీమాయ్, దేశు గుట్టే రాజే, సోడి హుగా, కమలు పోజానా మరియు సోడి హిడ్మె పేర్లతో చెక్కబడింది. సక్లేర్ గ్రామంలో, సి/217 బి ఎన్ మరియు కిష్టారామ్ పోలీస్ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రెండు స్మారక చిహ్నాలను విజయవంతంగా కూల్చివేసారు, ఈ ప్రాంతంలో ఇకపై భయం రాజకీయాలు ఉండవని భద్రతా బలగాలు స్పష్టమైన సందేశాన్ని పంపారు.

స్థానిక నివాసితుల మద్దతుతో, బెటాలియన్ తన అధికార పరిధిలోని ఏవైనా ఉగ్రవాద చిహ్నాలను గుర్తించి తొలగించడానికి స్థానిక సమాజంతో చురుకుగా పాల్గొంటోంది. స్మారక చిహ్నాలను







కూల్చివేయడంతో గ్రామ వాతావరణం గణనీయంగా మారిపోయింది. స్మారక చిహ్నాలను కూల్చివేయడంతో, స్థానికులు సిఆర్పిఎఫ్ మరియు పోలీసు బృందం పట్ల తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. వారు భారత త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ భారత్ మాతా కీ జై అని నినాదాలు చేయడంతో దళ సిబ్బందికి మనోధైర్యం మరింత పెరిగింది.

# పనికి తగిన ప్రతిఫలం దక్కాలి

## సింగరేణి వీవోఏ ల నూతన సంఘం ఏర్పాటు

కారేపల్లి,మార్చ్ 04(విజన్ ఆంధ్ర) : గ్రామాలలో సంఘాల బలోపేతం,మహిళల అర్ధికాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సమాఖ్య సహాయకుల(వీవోఏ )కు పనికి తగిన ప్రతిఫలం దక్కటం లేదని వీవోఏల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు బొడ్డుపల్లి వసంత,ఈసం నాగమణిలు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం కారేపల్లిలో సింగరేణి మండల వీవోఏ లు కొత్తగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ద్వారా వీవోఏ ల సమస్యలు పరిష్కారంకు కృషి చేయటంతో పాటు సెర్ప్ ప్రాజెక్టు ద్వారా ఇచ్చే ఆదేశాలను వెంటనే అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు.వీఏవో లకు ప్రభుత్వమే పూర్తి వేతనాలు చెల్లించాలని కోరారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షురాలి గా బొడ్డుపల్లి వసంత,కార్యదర్శిగా ఈసం నాగమణి, కోశాధికారిగా చీకూర్తి సుజాత లను ఎన్నకున్నారు.అనంతరం సంఘ బాధ్యులు సింగరేణి మండల ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లుకు



వినతి ప్రతం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళు పీ.మమత, బీ.సింధుజ,వై.కళ్యాణి,పి.రమాదేవి,జీ.మోహన్, టీ.లలిత, కే.వెంకటేశ్వర్లు,కే.మంగతాయి, ఎన్.అనూష,సీహెచ్. లక్ష్మి.పీ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను సన్మానించిన ఐజ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

అలంపూర్ మార్చి 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపును సాధించిన కాంగ్రెస్ పార్టీ ఏడు మంది కౌన్సిలర్ అయిన మాస్టర్ షేక్షావలి ఆచారి, మద్దిలేటి, మహబూబ్ పాషా,సంతోషమ్మ మైనర్ బాబు, సులోచనమ్మ, చిన్నికృష్ణ ,యుగంధర్ లతోపాటు కౌన్సిలర్ అభ్యర్థులు జ్యోతి ,గాయత్రి లను ఐజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సన్మాన వేదికను ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతరావు, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సంకాపురం రాముడు, మధుసూదన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి పులికల్ హనుమంతు, లీగల్ సెల్ అధ్యక్షుడు సురేష్( న్యాయవాది) ,సీనియర్ కాంగ్రెస్



నాయకులు ఆర్ శ్రీధర్, బూమ్ పురం నరసింహారెడ్డి, తిప్పన్న, సురేంద్ర స్వామి, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాజు నారాయణ ,ఆంజనేయులు, దేవేందర్, బసవరాజు, ఎక్లాస్పురం రాజు ,తిమ్మారెడ్డి భాస్కర్ గౌడ్, మల్లికార్జున్, సూర్యచంద్ర ,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 9వ వార్డులో ఘనంగా హోలీ వేడుకలు



మర్పల్లి, మార్చి 4 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని 9వ వార్డులో హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం హోలీ పండుగను పురస్కరించుకుని వార్డు ప్రజలందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకున్నారు. వార్డు మెంబర్ భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ భరత్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా, సోదరభావంతో జరుపుకునే పండుగ హోలీ అని పేర్కొన్నారు. వార్డులోని ప్రజలందరి జీవితాల్లో ఈ రంగుల పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పసుల మారుతి, గోపాల్ నాయక్ , పబ్బే వసంత్, బబ్లు, పవన్, బక్క శ్రీను, నీలి శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, తదితరులు హోలీ పండుగను ఆహ్లాద వాతావరణంలో జరుపుకున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులను పూర్తి చేయాలి

మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం డి పి ఆర్ లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులుఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తంకుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గం లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ శ్రీధర్, ఈఎన్సీలు రమేష్ బాబు, శ్రీనివాస్, టి. శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ బి రాజమ్మ, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ఇన్చార్జి ఎస్సీ రఘునాథ్ రావు, ఈఈ బీమ్,డి ఈ నాగరాజ్, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తాలిపేరుకు కళ తప్పిన రంగుల కల



**తాలిపేరు ప్రాజెక్టు పంటలకే కాక పర్యాటకంగా వరప్రదాయిని-**
**నేడు అభివృద్ధికి నోచుకోని ప్రాజెక్టుగా గుర్తింపు**
**ప్రకృతి నడుమన సుందర ప్రాజెక్టు**
**రంగులు లేక కళాహీనం - పర్యాటక అభివృద్ధికి నోచుకోని వైనం ,**
**ప్రాజెక్ట్ జలాశయం లో "దీవి"పై పర్యాటకంగా సందర్శకుల వసతీగృహాల కల నెరవేరేనా!**
**బోటింగ్ సదుపాయం పిల్లల పార్క్ నిర్మాణం జరిగేనా!**
**ఇకనైనా జిల్లా కలెక్టర్ అంకిత్,**
**ఐటీడీఏ పీవో రాహుల్ చొరవతో పర్యాటకంగా అభివృద్ధి చెందేనా !**
**భద్రాచలం వచ్చే భక్తులు, ప్రకృతి ప్రేమికులు పాపికొండలతో పాటు తాలిపేరును కూడా**
**సందర్శించేలా పర్యాటక సర్క్యూట్‌ను రూపొందించాల్సిన అవసరం ఉంది**

చర్ల, మార్చి 4 (విజన్ ఆంధ్ర): తాలిపేరు ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మరియు దుమ్ముగూడెం మండలాలకు ప్రధాన సాగునీటి వనరు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 24,700 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

-ప్రధానంగా సాగునీరు అందే ప్రాంతాలు

చర్ల మండలంలో దాదాపు అన్ని ప్రధాన గ్రామాలు ఈ ప్రాజెక్టు ద్వారానే నీరు అందుతుంది ,ముఖ్యంగా పెద్దమిడిసిలేరు, చర్ల, కుర్నపల్లి, మొగుళ్లపల్లి, సుబ్బంపేట వంటి గ్రామాల శివారు భూములకు ఈ నీరు అందుతుంది. అదే కాక

దుమ్ముగూడెం మండలం

తాలిపేరు ఎడమ కాల్వ ద్వారా దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు సరఫరా అవుతుంది.

ముఖ్యంగా సరిహద్దు గ్రామాల్లోని రైతులు వరి సాగు కోసం పూర్తిగా ఈ ప్రాజెక్టుపైనే ఆధారపడుతున్నారు, ఈ ప్రాజెక్టు కింద ఆయకట్టులో ప్రధానంగా వరి పంటను పండిస్తారు. రబీ (యాసంగి) సీజన్‌లో కూడా నీటి నిల్వను బట్టి పప్పు ధాన్యాల పంటలకు నీరు అందిస్తారు .

ఈ ప్రాజెక్టుకు రెండు ప్రధాన కాలువలు ఉన్నాయి. వీటి ద్వారానే నీటిని పొలాలకు మళ్లిస్తారు, తాలిపేరు ప్రాజెక్టు కేవలం వ్యవసాయానికే కాకుండా, చర్ల పరిసర ప్రాంతాల భూగర్భ జలాల మట్టం పెరగడానికి కూడా ఎంతో దోహదపడుతోంది

-అద్భుతమైన పర్యాటక ప్రాంతం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టు కేవలం సాగునీటి వనరుగానే కాకుండా, అద్భుతమైన పర్యాటక కేంద్రంగా ఎదిగేందుకు అన్ని అర్హతలు కలిగిన ప్రాంతం. ఒకవేళ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేస్తే కలిగే ప్రయోజనాలు మరియు ఆ ప్రాంత రూపురేఖలు మారి రాష్ట్రంలోనే సుందర పర్యాటక ప్రదేశంగా మారే ఛాన్స్ ఉంది

- ప్రకృతి ఒడిలో తాలిపేరు

పర్యాటక స్వర్గధామంగా తీర్చిదిద్దే అవకాశం ఉంది , తాలి పేరు ప్రాజెక్టులో ఎక్కడా లేని విధంగా తాలి పేరు జలాశయంలో ప్రత్యేకమైన దీవి ఒకటి ఉంది, ఇది సుమారు ఒక కిలోమీటర్ వరకు వ్యాపించి ఉంది దీన్ని హైట్ పెంచి చక్కని పూల మొక్కలతో హాట్స్ లేదా వసతి గృహాలు ఏర్పాటు చేసి పర్యాటకంగా ఈ ప్రాంతంల పిల్లల పార్క్ ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి ,తద్వారా బోటింగ్ సదుపాయం అభివృద్ధి చేసుకుంటే పర్ణశాల, బోగత, కొంగాల వంటి జలపాతాలకు వచ్చే సందర్శకులు చర్ల తాలిపేరు వంతెన సమీపంలో కల దీవి నీ అభివృద్ధి పరంగా వసతి గృహాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఇక్కడ పర్యాటకులు బస చేసే అవకాశం ఉంది , తద్వారా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టు వలన ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటుగా ఆర్థికంగా , పర్యాటకంగా, ప్రాజెక్టు పరంగా చర్ల మండలానికి ప్రత్యేకమైన గుర్తింపు వస్తుంది ,

-తాలిపేరు వెలవెల బోతోంది

దట్టమైన అడవులు, గలగల పారే సెలయేళ్లు, ఎత్తైన కొండల మధ్య కొలువైన 'తాలిపేరు మధ్యధరా ప్రాజెక్టు ప్రాజెక్టు' పర్యాటక కళకు నోచుకోక వెలవెలబోతోంది. చర్ల మండలం పెద్దమిడిసిలేరు సమీపంలో ఉన్న ఈ రిజర్వాయర్, వర్షాకాలంలో 25 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నప్పుడు చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. ఎంతోకాలంగా తాలిపేరు ప్రాజెక్టు రంగులు లేక కళాహీనంగా కనిపిస్తోంది ప్రాజెక్టు చర్ల మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉండడంతో ఈ ప్రాజెక్టు అభివృద్ధి రోజుకోకుండా పోతుంది ఒకప్పుడు మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉండడంతో కొంత ప్రభావం ఉండేది నేడు అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ప్రాజెక్టు అభివృద్ధికి నోచుకోకుండా పోతుంది ఈ శాఖలో పనిచేస్తున్న అధికారుల అలసత్వంగా చెప్పవచ్చు.

- తాలిపేరు పర్యాటక అభివృద్ధికి జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ పిఓ చొరవ చూపేనా !

ఏజెన్సీ అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు ఐసిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ గిరిజన ఏజెన్సీ గ్రామమైన చర్ల ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఏజెన్సీ అభివృద్ధికి దోహదపడితే చారిత్రాత్మకంగా చర్ల ప్రాంతం లో ప్రత్యేకమైన

బోటింగ్ సౌకర్యం, రిజర్వాయర్ విస్తీర్ణం దృష్ట్యా ఇక్కడ బోటింగ్ (నౌకాయానం) ప్రవేశపెడితే పర్యాటకులకు సరికొత్త అనుభూతినిస్తుంది. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కావడంతో రెండు రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షించవచ్చు.

గార్డెన్ మరియు వ్యూ పాయింట్స్ ,డ్యామ్ పరిసరాల్లో పిల్లల కోసం పార్కులు, ప్రకృతి ప్రేమికుల కోసం వ్యూ పాయింట్స్ నిర్మిస్తే కుటుంబ సమేతంగా వచ్చే పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. చర్ల మండలం నుంచి సరాసరి చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ కు పోలీసు ఉన్నతాధికారుల సహకారంతో రోడ్ల అనుసంధానం చేయబడినవి ఈ క్రమంలో చర్ల నుండి ప్రాజెక్టు వరకు ఉన్న మార్గాలను మెరుగుపరిచి, పర్యాటక సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తే సందర్శకులకు ప్రయాణం సులభతరం అవుతుంది.

-గిరిజనులకు స్థానిక ఉపాధి

పర్యాటక కేంద్రంగా మారితే స్థానిక గిరిజనులకు గైడ్‌లుగా, హోటల్ నిర్వహణలో మరియు హస్తకళల విక్రయాల ద్వారా ఉపాధి లభిస్తుంది,ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాలిపేరు ప్రధాన పిక్నిక్ స్పాట్‌గా ఉండేది. కానీ, పొరుగునే ఉన్న బొగత జలపాతం అభివృద్ధి చెందినంతగా తాలిపేరుపై పాలకులు దృష్టి సారించలేదు. కనీస సౌకర్యాలైన తాగునీరు, రవాణా వసతులు లేకపోవడం పర్యాటకులను నిరుత్సాహపరుస్తోంది.

భద్రాచలం వచ్చే భక్తులు, ప్రకృతి ప్రేమికులు పాపికొండలతో పాటు తాలిపేరును కూడా సందర్శించేలా పర్యాటక సర్క్యూట్‌ను రూపొందించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం స్పందించి తాలిపేరుకు 'పర్యాటక' కళను తీసుకొచ్చే బాధ్యత జిల్లా గురుతాధికారుల చేతి లో ఉంది. తాలిపేరుకు 25 గేట్లు ఉండటం వల్ల వర్షాకాలంలో అది చాలా పెద్దదిగా కనిపిస్తుంది, కానీ నీటి నిల్వ సామర్థ్యం (ఠీఎశ్రీశ్రీ ఖుజుఝూఎ్‌ఎ) పరంగా కిన్నెరసాని చాలా పెద్దది.

పర్యాటకం: విస్తీర్ణం మరియు పర్యాటక వసతుల పరంగా కిన్నెరసాని ప్రస్తుతం ముందంజలో ఉంది. తాలిపేరును కూడా అలాగే అభివృద్ధి చేస్తే, అది జిల్లాలో మరో పెద్ద పర్యాటక కేంద్రం అవుతుంది. కిన్నెరసాని ప్రాజెక్టు తాలిపేరు ప్రాజెక్టు ప్రాంతం పాల్వంచ (కొత్తగూడెం దగ్గర) నీటి నిల్వ సామర్థ్యం సుమారు 8.4 ుఎీజ ఉండగా గేట్లు 9 ఉన్నాయి, ప్రధాన ఉద్దేశ్యం కెటిపిఎస్ (ఖూూ) విద్యుత్ కేంద్రానికి నీరు మరియు సాగునీరు. ప్రధానంగా సాగునీరు.

పర్యాటక ఆకర్షణ డీర్ పార్క్, బోటింగ్, మరియు దట్టమైన అడవితో బాగా అభివృద్ధి చెందింది, చర్ల మండలంలో (ఛత్తీస్‌గఢ్ సరిహద్దు) వున్న తాలిపేరు ప్రాజెక్టు సుమారు 5.0 ుఎీజ

25 గేట్లు (గేట్లు ఎక్కువగా ఉన్నా నిల్వ తక్కువ తాలిపేరు ప్రాజెక్టు ప్రకృతి పరంగా బాగున్నా, పర్యాటక సౌకర్యాలు తక్కువ,

తాలిపేరు ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 74.00 మీటర్లు (242.7 అడుగులు). నీటి నిల్వ సామర్థ్యం ఈ ప్రాజెక్టులో సుమారు 5.0 (ుఎీజ )టి ఎం సి ల నీటిని నిల్వ చేయవచ్చు. దీనికి మొత్తం 25 గేట్లు ఉన్నాయి. వరదలు వచ్చినప్పుడు ఈ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తారు. నది గర్భం (=అజవతీ ఎవం) నుండి డ్యామ్ పైభాగం వరకు ఉండే ఎత్తును లోతుగా పరిగణిస్తారు. వర్షాకాలంలో ప్రాజెక్టు నిండినప్పుడు మాత్రమే ఇది పూర్తి స్థాయిలో ఉంటుంది. ఎండాకాలంలో నీటి మట్టం డెడ్ స్టోరేజ్ లెవల్‌కు పడిపోతుంది,

ఏది ఏమైనప్పటికీ తాలిపేరు ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే గిరిజనులకు ఉపాధితో పాటు సందర్శకులతో తాలిపేరు ప్రాజెక్టు నిత్యం కళకళలాడే అవకాశం ఉంది

# నిజాంపేట్‌లో 13 ఎకరాల లావణి ప్రభుత్వ భూమికి 5 కోట్ల టోకెన్

**-భారీ అక్రమాల ప్రయత్నం జరుగుతోందని ఆకుల సతీష్ ఆరోపణ**

**- ఎమ్మార్వోకు లిఖిత ఫిర్యాదు**

-నిజాంపేట్, మార్చి 4 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 233/21, 22, 23, 24, 25, 26లలో ఉన్న సుమారు 15 ఎకరాల ప్రభుత్వ లావణి భూమిపై భారీ అక్రమాల ప్రయత్నం జరుగుతోందని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఆరోపించారు. ఈ భూమిలో దాదాపు 13 ఎకరాలపై అధికార పార్టీ నేతల సహకారంతో ఇద్దరు పెద్ద బిల్డర్లు రూ.5 కోట్ల టోకెన్ అమౌంట్ చెల్లించి స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నట్లు తనకు సమాచారం అందిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఇదే సర్వే నెంబర్లలోని 233/22లో సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు ఎన్‌ఓసీ (బీజా) ఆధారంగా కల్వకుంట్ల కన్నారావు 2023లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మిగిలిన సర్వే నెంబర్లు 233/23, 24, 25, 26, 27లలోని 13 ఎకరాల ప్రభుత్వ లావణి భూమిని నిర్మాణాలకు అనుకూలంగా మారుస్తామని హామీ ఇస్తూ కొందరు ప్రభావశీలులు బిల్డర్లతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమి విలువ సుమారు రూ.300 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తూ, ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులు హైకోర్టులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచినట్లు తెలిపారు. గతంలో కూడా ఎకరం పైచిలుకు భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపించారు. ఈ అంశంపై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు, అలాగే బాచుపల్లి ఎమ్మార్వో వాణిరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించినట్లు ఆకుల సతీష్ వెల్లడించారు. ప్రభుత్వాన్ని కోరుతూ ఆయన చేసిన డిమాండ్లు ఇవి:
స్థలంలో ఏర్పాటు చేసిన చిన్నచిన్న షెడ్లు, డబ్బాలు వెంటనే తొలగించాలి.
ప్రభుత్వ భూమి మరింత ఆక్రమణకు గురికాకుండా హైడ్రా ద్వారా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. కోర్టులో బలమైన కౌంటర్లు దాఖలు చేసి ప్రభుత్వ హక్కులను కాపాడాలి. భవిష్యత్తులో ఈ స్థలాన్ని నిజాంపేట్ సర్కిల్ ప్రజల అవసరాల కోసం స్టేడియం, ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రభుత్వ కాలేజీ నిర్మాణానికి కేటాయించాలి.
ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్ రావు, నవీన్, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.
ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి స్పష్టమైన చర్యలు తీసుకోవాలన్నది స్థానికుల అభిప్రాయం.

## శ్రీ రాములోరి పెళ్లికి గోటి తలంబ్రాలు



బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చ్ 4 (విజన్ ఆంధ్ర) : ధర్మ జాగరణ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ రాములోరి పెళ్లికి గోటి తరంరాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక రాజీవ్ నగర్ కాలనీ నందు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గోటి తలంబ్రాలు తీసి శ్రీ అభయంజయ స్వామి దేవాలయం నుండి శ్రీరామ్ భక్తులందరూ పాదయాత్ర చేసుకుంటూ భద్రాచలంలో గల సీతారామ స్వామి దేవాలయం వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి సుబ్రహ్మణ్యేశ్వర ఆధ్వర్యంలో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పాపిరెడ్డి ఈశ్వరరావు ముత్యాలరావు రాజేశ్వరరావు శ్రీనివాసరావు రాజేష్ పాల్గొనడం జరిగింది

## బోంద్రేట్ గ్రామంలో ఘనంగా హోళీ సంబురాలు

తానూర్, మార్చి 04(విజన్ ఆంధ్ర): మండలంలోని బోంద్రేట్ గ్రామంలో హోళీ సంబరాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి, మంగళవారం చంద్రగ్రహణం కారణంగా గ్రామస్తులు బుధవారం రంగులు ఆడుకున్నారు, ఈ వేడుకల్లో సర్పంచ్ రవీందర్ పటేల్ సింధే, వార్డు సభ్యులు యోగేష్ పటేల్, బిజెపి నాయకులు నాగేందర్ పటేల్ తదితరులు పాల్గొని ఒకరికొకరు రంగులు పూసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, గ్రామమంతా రంగులమయమై, పండుగ వాతావరణం సంతరించుకుంది.

# కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

**మొన్న కె.ఎం. గౌరీష్... ఇప్పుడు మన్నె రాజు కాంగ్రెస్ గూటికి**

కుత్బుల్లాపూర్, మార్చి 4 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మొన్నటి వరకు బీఆర్ఎస్‌లో కీలక పాత్ర పోషించిన మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, తాజాగా సీనియర్ నాయకుడు, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మత్స్యశాఖ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు కూడా అదే బాట పట్టారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మన్నె రాజు తెలిపారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రజల ఆశయాలు దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో మన్నె రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల వరుసగా జరుగుతున్న ఈ చేరికలు కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్‌లో అసంతృప్తి పెరుగుతోందా? లేక కాంగ్రెస్ బలపడుతోందా? అన్న ప్రశ్నలు స్థానిక రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామాలు నియోజకవర్గ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పెండింగ్ రైతు భరోసా నిధుల విడుదలతో పాటు లింగంకుంట చెరువు నింపాలని బీజేపీ డిమాండ్

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద వినతి కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి నేతృత్వంలో తహసీల్దార్ రామచంద్రంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు క్రాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సీజన్లుగా రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు (రైతు భరోసా) నిధులను ఇప్పటికీ విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే వరుస పంట నష్టాలు, పెరిగిన ఎరువుల ధరలు, విద్యుత్ సమస్యలు రైతులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ముస్తాబాద్ మండలానికి సాగు, త్రాగునీరు అందించే లింగంకుంట చెరువును వెంటనే నింపి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మల్లన్న సాగర్ 12వ ప్యాకేజీకి సంబంధించిన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటి



సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

*జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్*

గద్వాల మార్చి 4 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్ ఆధ్వర్యంలో కార్మికులు 4 నెలలు గడుస్తున్న ప్రభుత్వం జీతాలు ఇవ్వలని,ప్రతినెల 5వ తేదీ లోపల జీతాలు చెల్లించాలని,గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం.19000 ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ
జిల్లాలో 1100 మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఏడాదికి మూడు జతల బట్టలు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, లేనిపక్షంలో అలవెన్స్ రూపంలో ఇవ్వాలని వారు కోరారు. వయసు మీద పడిందని సాకుతో కార్మికులను మారిస్తే వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రతి వర్కర్ కు ఇన్సూరెన్స్ ఐదు లక్షల అమలు చేయాలి, ప్రమాద భీమ కింద ఐదు లక్షల ఇవ్వాలని డిపిఓ ని కోరారు.అత్యంత మురికి పని అపరిశుభ్రత కుడిన పనిని తమ సొంత పనిగా భావించి చేస్తున్నారు అని తెలిపారు. గ్రామ పంచాయితీ వర్కర్ స్ వల్ల ఈనాడు గ్రామాలన్ని పరిశుభ్రమయ్యాయి దీంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తున్నాయని తెలిపారు. అలాంటివి బ్రోకర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మల్టీ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు కావలసిన బూట్లు, గ్లౌజులు, రైన్ కోట్లు, మొదలగు వర్కర్లకు కావలసిన పనిముట్లు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.
జనాభా ప్రతిపాదన ఇప్పుడున్న జనాభా లెక్కల ప్రకారం కార్మికులను పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి, అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, నిర్దేశించిన వేతనాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వమే పి.ఆర్ సి 30% నివేదిక ప్రకారం కనీస వేతనం రు. 19000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు. పచ్చర్ల తిమ్మప్ప, గోవిందు, తిమ్మన్న, వెంకటేష్, ప్రవీణ్, పెద్ద తాండ్రపాడు ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంబురాన్నింటిన హోలీ సంబురాలు

నేలకొండపల్లి, మార్చి 04 (విజన్ ఆంధ్ర) : మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సాహం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, ఆజయతండా, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ స్పెషల్ హాలీమ్.. సూర్యాపేటలో రుచుల సందడి..

### స్పెషల్ మటన్ హాలీమ్, చికెన్ హరీస్ కోసం జనం క్యూ




సూర్యాపేట మార్చి 04:(విజన్ ఆంధ్ర) : రంజాన్ మాసం వచ్చిందంటే ముస్లింల ఇళ్లలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడమే కాకుండా ప్రత్యేక వంటకాల సువాసనలు వ్యాపిస్తాయి. ఒక ముస్లింసే కాకుండా హిందువులు కూడా ఇష్టపడే వంటకం అలాంటి ప్రత్యేక వంటకాలలో ముందుగా గుర్తుకొచ్చేది హాలీమ్. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో రంజాన్ సమయంలో మాత్రమే విస్తృతంగా లభించే ఈ వంటకం ఇప్పుడు సూర్యాపేటలో సీఎంఆర్ షాపింగ్ మాల్ పక్కన అస్రార్ మండి రుచుల సందడి సృష్టిస్తోంది. రోజంతా ఉపవాసం ఉన్నవారు సాయంత్రం ఇఫ్తార్ సమయంలో శరీరానికి తక్షణ శక్తి అందించడానికి హాలీమ్, హరీస్ ను ఆస్వాదించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. చికెన్ లేదా మటన్, గోధుమలు, పప్పుధాన్యాలు, నెయ్యి మరియు సువాసనభరితమైన మసాలాలతో తయారయ్యే హాలీమ్ రుచితో పాటు పోషకాలతో కూడిన ఆహారంగా పేరుగాంచింది. ఈ సందర్భంగా అస్రార్ మండి నిర్వాహకులు ముఫ్తీ అస్రర్ సాబ్ నొమని మాట్లాడుతూ ముస్లింలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు ఇష్టంగా తినే హరీస్, హాలీం మన దగ్గర అతి తక్కువ ధరలో దొరుకుతుందని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సయ్యద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో వైజ్ఞానిక, వృత్తి విద్యా స్పృహను పెంపొందించిన క్షేత్ర పర్యటన

గరిడేపల్లి మార్చ్ 5 విజన్ ఆంధ్ర : పీఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన 'వైజ్ఞానిక మరియు వృత్తి విద్య యాత్ర' విద్యార్థులకు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచడమే కాకుండా భవిష్యత్తుపై అవగాహన కల్పించింది. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో విద్యార్థులు చారిత్రక కట్టడాలను, జీవవైవిధ్యాన్ని మరియు వృత్తి విద్యా కేంద్రాలను సందర్శించారు.

చరిత్ర – సంస్కృతి పరిరక్షణ:

యాత్రలో భాగంగా విద్యార్థులు మొదటగా గోల్కొండ కోటను సందర్శించారు. 10, 12 తరగతుల పాఠ్యప్రణాళికలో ఉన్న గోల్కొండ పట్టణ విశిష్టతను, కోట నిర్మాణ శైలిని మరియు ఆనాటి చారిత్రక అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. అక్కడి సాహిత్యం, సంస్కృతి మరియు కళా వైభవం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

జీవవైవిధ్యంపై అవగాహన:

అనంతరం నెహ్రూ జూలాజికల్ పార్కును సందర్శించి, ప్రపంచంలోని వివిధ జాతుల పక్షులు, జంతువుల గురించి సమాచారాన్ని సేకరించారు. ప్రకృతిలో జీవవైవిధ్యం ఎలా కొనసాగుతుందో, వన్యప్రాణుల సంరక్షణ ఎందుకు అవసరమో విద్యార్థులు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వృత్తి విద్యపై అవగాహనలో భాగంగా భూదాన్ పోచంపల్లిలోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ



ప్రతినిధి డాక్టర్ వసంత కుమారి మాట్లాడుతూ.. 9 నుండి 12వ తరగతి విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ ) వల్ల కలిగే జీవనోపాధి అవకాశాలను వివరించారు. ఐటీ నైపుణ్యాల ద్వారా విద్యార్థుల జీవన వికాసం ఎలా మెరుగవుతుందో ఆమె సోదాహరణంగా వివరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ.. ఇటువంటి క్షేత్ర పర్యటనల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు, చారిత్రక అవగాహన మరియు జీవన నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగరాజు, సతీష్, శైలజ, డాక్టర్ కందుల శివకృష్ణ, డాక్టర్ బి. శ్రావణ్, చిన్న బాలయ్య, వీరభద్రం, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్, దామ్లా, శాంతి ప్రియ, మల్లికార్జున్ రెడ్డి, రమేష్, శ్రీను, సంధ్య, అనిల్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు న్యాయం చేయండి

## తాసిల్దార్ కు మెమొరండం అందించిన గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు - పాయం సత్యనారాయణ

చర్ల, మార్చి 4 (విజన్ ఆంధ్ర) : మండలం లో బుధవారం చర్ల తాసిల్దార్ శ్రీనివాసరావు కి ఆదివాసి భూములను గిరిజన ఇతరులు ఆక్రమించుకోవడంపై మెమొరాండం ఇవ్వడం జరిగింది, మామిడిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి రైతు కొమరం నరసరావు భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని తాసిల్దార్ కి గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సోందే మల్లు దొర కలిసి సమస్యపై మెమొరాండం ఇవ్వడం జరిగింది,

అనంతరం పాయం మాట్లాడుతూ

మామిడిగూడెం గ్రామం సర్వే నెంబర్ లలో 7 19 18 మొత్తం విస్తీర్ణం మూడు ఎకరాల 18 కుంటలు కొమరం నరసింహారావు అన్నదమ్ముల భూమికి స్థానికంగా ఉన్నటువంటి గిరిజనేతరుడు అయిన అలవాల నర్సమ్మ. కొడుకు అలవాల రవి కోడలు ,రాజలక్ష్మి అనువారు ఆదివాసి పట్టా భూమిలోకి దౌర్జన్యంగా ఇందిరమ్మ ఇల్లును నిర్మించుటకు ఆదివాసులపైనే దౌర్జన్యం చేస్తూ గొడవలకు ఉసిగొల్పుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. షెడ్యూలు ప్రాంతాలలోనే



ఆదివాసుల పట్టాల భూమిపైనే దౌర్జన్యంగా ఆక్రమించి ఆదివాసులపైనే దాడులకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు ఎవరు ఆదివాసీల పక్షాన పని చేస్తున్నారన్నది తెలుస్తుందని. ఈ ఘటనతో స్పష్టంగా అర్థమవుతుందని ఆరోపించారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరులో ప్రభుత్వం నిబంధన ప్రకారంగా ఏదైతే ఇల్లు మంజూరు అయితే ఆ లబ్ధిదారుడికి సొంత స్థలము ఉండాలన్న నిబంధన ఉన్నప్పటికీ అవేమీ పాటించకుండా దౌర్జన్యంగా ఒక ఆదివాసి పట్టా భూమిని ఆక్రమించుకొని ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు, తాసిల్దార్ని కలిసిన వారిలో శ్యామల గోవిందరాజు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి జీవన్. పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూణెం వరప్రసాద్ , కొమరం నరసింహారావు కొమరం కనకమ్మ తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**- దొడ్డి తాతారావు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్**

చర్ల మార్చి 4 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు , బుధవారం బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి తాసీల్దార్ ఆఫీసు వద్ద ప్రభుత్వాని నిరసన తెలియజేసి అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావు కి సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది, తాసీల్దార్ మీ సమస్యల వినతిపత్రం కలెక్టర్ కి పంపిస్తాను అని తెలియజేసారు , ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలమంది రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నాని ,30 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగంలో ప్రజా సేవ చేసి వచ్చిన జీవితంతో కుటుంబాన్నీ పోషించుకుంటూ



కొంత ప్రభుత్వాం వద్ద దాచ్చుకుంటు నాయ్యం పరంగా ప్రభుత్వాం ద్వారా వచ్చే బెనిఫిట్స్ కోసం ఆశగా ఎదురు చూస్తారు అలాంటిది వారి ఆశ నిరాశ అయింది

పెన్షన్ బెనిఫిట్స్ రాక రాష్ట్రం లో పింఛన్దారులు ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గుండె పోటు తో మరియు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, ఇప్పటికీ 72 మంది చనిపోయారని ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం పిఆర్సి ఇస్తాము, డిఏ లు ఇస్తామని మాయ మాటలు నమ్మి ఉద్యోగులు పెన్షన్ దారులు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ,గెలిచిన తర్వాత హామీలు మర్చిపోయరని, ఇప్పుటికైన రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని వారి చావుల మరణమృదంగాన్నీ ఆపాలని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు డి సర్వేశ్వరరావు పి నరసింహారావు ,నరసింహారావు , వివిఎస్ ఎల్ నాగభూషణం ,ఆడెపు ముత్యాలరావు, ఎ.నాగేశ్వర్రావు, జి ఎస్ రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్ ,కాకి అనిల్, పంజా రాజు, గోరింట్ల వెంకటేశ్వర్రావు, యూత్ నాయకులు బొజ్జ సాయిప్రణీత్, గాదం శెట్టి కిషోర్ కుమార్ ,పొసిగంటి సంతోష్, సి హెచ్ వంశీ, మహిళ నాయకురాలు బేతం చర్ల నర్సవేణి ,అంకాల శ్రీనివాసరావు, తదితర రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిఎమ్ కప్ కబడ్డిలో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి

### హుస్నాబాద్ విద్యార్థికి రావడంపై పలువురి హర్షం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జరిగిన సిఎమ్ కప్ క్రీడాపోటిలలో భాగంగా మొదటగా కబడ్డి ఆటలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి మండల విభాగంలో మొదటి స్థానం తదుపరి జిల్లాస్థాయిలో మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికై రాష్ట్రస్థాయిలో బంగారుపతకం సాధించిన ఎమ్.రిషి కుమార్ ను శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ విద్య సిబ్బంది అభినందనించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులను ఆటలో కూడా రాణించే విధంగా పాఠశాల ప్రోత్సాహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.రాము సిద్దిపేట జోన్ ఏజిఎమ్ మధుసూదన్ కో-ఆర్డినేటర్ రాంబాబు, డీన్ ,క్రీడోపాధ్యాయులు మరియు పాఠశాలబృందం అభినందించారు.

## చెరువులో పడి చనిపోయిన గురుకుల విద్యార్థి ఆచూకి లభ్యం

### రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



అలంపూర్ మార్చి 4 (విజన్ ఆంధ్ర) : అయిజ: రంగారెడ్డి జిల్లా షాద్ టీవీ నగర్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుతున్న రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులో ఈత కొట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు షాద్ నగర్ పరిధిలోని నేషనల్ హైవే పక్కకు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల వసతి గృహంలో డిగ్రీ చదువును కొనసాగిస్తున్నాడు. మంగళవారం రోజు హోలీ సందర్భంగా సెలవు ఉండడంతో నలుగురు విద్యార్థులతో కలిసి చెరువులో ఈత కొట్టడానికి వెళ్లిన రాజు మధ్యాహ్నం నుండి ఇప్పటివరకు బయటకు రాలేదు. దీంతో పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దిగి బుదవారం మధ్యాహ్నం విద్యార్థి శవాన్ని బయటికి తీశారు. చెరువు నుండి శవం బయటికి రాగానే విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల వారి ఆక్రందనలతో ప్రాంతమంతా మిన్నంటాయి.

# నల్లమల్లలో ఘనంగా హోలీ సంబరాలు

**నల్లమల్లలో ఘనంగా హోలీ సంబరాలు**

**ఒకరినొకరు రంగులు చల్లుకోని శుభాకాంక్షలు తెలిపిన వైనం**

**అచ్చంపేట పట్టణంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు**



అచ్చంపేట మార్చి. 4( విజన్ ఆంధ్ర) : నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలలో బుధవారం అత్యంత వైభవంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు హోలీ సందర్భంగా మహిళలు కోలాటాలు వేస్తూ వ్యాపార సంస్థల వద్ద హోలీ మామూలు వసులు చేయడం జరిగింది ఈ సంవత్సరం చంద్రగ్రహణం రావడంతో హోలీ సంబరాలు జరుపుకునేందుకు కొంత అంతరాయం ఏర్పడింది దీంతోపాటు మంగళవారం రావడం సంబరాలు రెండు రోజులు నియోజవర్గంలో మహిళలు యువకులు వృద్ధులు ఉద్యోగులు సంబరాల వేడుకలు జరుపుకోవడం జరిగింది అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ లింగాల ఉప్పునుంతల అమ్రాబాద్ పదర చారకొండ వంగూరు అచ్చంపేట మండలాల్లో మంగళవారం కొంతమేర హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది బుధవారం అచ్చంపేట పట్టణంతోపాటు అన్ని మండలాల గ్రామాల్లో హోలీ వేడుకలు పూర్తిస్థాయిలో ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పత్రికా విలేకరులు యువత మహిళలు వృద్ధులు ఉదయం నుంచే ప్రధాన రహదారులపై రంగులు చల్లుకొని ఎంతో సంతోషంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు ఈ వేడుకల్లో అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ తుపాతు ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ అధికారులు అనధికారులు పాల్గొని ఒకరినొకరు రంగులు చల్లుకున్నారు ఈ వేడుకల్లో యువత మహిళలు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి జిల్లా స్థాయి డప్పుల పోటీల్లో 'సతీష్ మ్యూజిక్ అకాడమీ' ప్రభంజనం

**ఆమనగల్లులో ప్రథమ బహుమతి కైవసం**

**అభినందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

గరిడేపల్లి, మార్చి05 విజన్ ఆంధ్ర :ఉమ్మడి జిల్లా స్థాయి డప్పుల పోటీల్లో 'సతీష్ మ్యూజిక్ అకాడమీ' ప్రభంజనం

ఆమనగల్లులో ప్రథమ బహుమతి కైవసం.. అభినందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డప్పుల పోటీల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం ప్రథమ బహుమతిని సాధించింది. తమ అద్భుతమైన డప్పు వాయిద్య ప్రదర్శనతో ప్రేక్షకులను, నిర్ణేతలను మంత్రముగ్ధులను చేసి అగ్రస్థానంలో నిలిచారు.

ఘనంగా బహుమతి ప్రధానం:

పోటీల అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వల్లంపట్ల విద్యాసాగర్ రావు మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం బహుమతిని అందుకుంది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి (లేదా శంకర్ నాయక్), గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ తదితరులు హాజరై కళాకారుల ప్రతిభను కొనియాడారు.

వెల్లువెత్తిన అభినందనలు:

గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ డప్పుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందాన్ని స్థానిక కవులు, కళాకారులు మరియు రాజకీయ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. మన సంస్కృతికి ప్రతీకలైన జానపద కళలను సతీష్ మ్యూజిక్ అకాడమీ సజీవంగా ఉంచుతోందని పలువురు ప్రశంసించారు.

సూచన: లి మీ దగ్గర బహుమతి తీసుకుంటున్న ఫోటో లేదా టీమ్ ఫోటో ఉంటే తప్పకుండా వార్తతో పాటు జత చేయండి.

లి వార్తలో మీరు "శంకర్ నాయక్" అని పేర్కొన్నారు, ఒకవేళ వారు ఎమ్మెల్సీ అయితే అలాగే ఉంచండి (సాధారణంగా ఆ ప్రాంతానికి ఎమ్మెల్సీలు వేరే ఉంటారు, ఒకసారి పేరు సరిచూసుకోండి).

మరేదైనా సమాచారం చేర్చాలా?

ప్రథమ బహుమతిని సాధించింది. తమ అద్భుతమైన డప్పు వాయిద్య ప్రదర్శనతో ప్రేక్షకులను, నిర్ణేతలను మంత్రముగ్ధులను చేసి అగ్రస్థానంలో నిలిచారు.

ఘనంగా బహుమతి ప్రధానం:

పోటీల అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వల్లంపట్ల విద్యాసాగర్ రావు మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం బహుమతిని అందుకుంది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి (లేదా శంకర్ నాయక్), గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ తదితరులు హాజరై కళాకారుల ప్రతిభను కొనియాడారు.

వెల్లువెత్తిన అభినందనలు:

గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ డప్పుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందాన్ని స్థానిక కవులు, కళాకారులు మరియు రాజకీయ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. మన సంస్కృతికి ప్రతీకలైన జానపద కళలను సతీష్ మ్యూజిక్ అకాడమీ సజీవంగా ఉంచుతోందని పలువురు ప్రశంసించారు

# భవన నిర్మాణ కార్మికుల బీమా నిబంధనలు సడలించాలి

### సీఐటీయూ డిమాండ్

### మార్చి 13న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపు



గరిడేపల్లి మార్చి 5 విజన్ ఆంధ్ర : భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే రూ.10 లక్షల ప్రమాద బీమాకు డ్రైవింగ్ లైసెన్స్‌ను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం పెట్టిన నిబంధనను వెంటనే తొలగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రేగులగడ్డ తండాలో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నిబంధనల పేరుతో అన్యాయం చేయొద్దు:

ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో, ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు మెజారిటీ నిరక్షరాస్యులని, వారికి డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉండవని పేర్కొన్నారు. కార్మికుడు ప్రయాణిస్తున్న వాహనం తనది కాకపోయినా, లైసెన్స్ లేకపోయినా.. ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరారు. కేవలం సాంకేతిక కారణాలతో బీమాను నిరాకరించడం సరైన పద్ధతి కాదన్నారు. – సంక్షేమ బోర్డు: వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి పూర్తిస్థాయి ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా కల్పించాలి.

–నమోదు ప్రక్రియ: కార్మికుల నమోదు మరియు రెన్యువల్ ప్రక్రియను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావాలి.

– క్లెయిమ్ సెటిల్మెంట్: నిబంధనలను సరళతరం చేసి బాధితులకు త్వరగా న్యాయం చేయాలి.

మార్చి 13న ధర్నా:

కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 13న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే మహా ధర్నాను కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు నీలమ్మ, వీరమ్మ, శాంతి, సాలమ్మ, వీర కుమారి మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

మల్యాల, మార్చి 04 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ ఈవో) రమాదేవి బుధవారం అధికారికంగా స్వీకరించారు. గత మూడు రోజుల క్రితమే ప్రభుత్వం ఆమెను వేములవాడ నుంచి కొండగట్టు ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నేడు ఆమె ఆలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం పలు కీలక సూచనలు చేశారు:

ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు, వీఐపీ భక్తులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపకుండా అందరికీ సమాన గౌరవం ఇచ్చి స్వామివారి దర్శనం కల్పించాలని అర్చకులను, అధికారులను ఆదేశించారు.

విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిజిటల్ సేవలు: భక్తుల సౌకర్యం కోసం త్వరలోనే ఆలయ ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని, భక్తులు సమర్పించే బంగారం, వెండి కానుకలకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈవో ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులతో నేరుగా మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్, ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరిత తిరుపతయ్య



గద్వాల మార్చి 4 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలెక్టరేట్ నందు జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గద్వాల జిల్లా సమస్యలు, నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితి గురించి కలెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందిస్తూ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటు గద్వాల జిల్లా అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

గంభీరావుపేట మార్చ్ 4 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజునజర్నలిజం అంటే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా, వార్త లక్షణాలు,వార్తనిర్మాణం, లీడ్ ఎడిటింగ్, వార్త కథనాలు, వార్త అనువాదం, ఇంటర్వ్యూలు చేసే విధానం మరియు జర్నలిజం కోసం ఉపయోగించే వివిధ రకాల మీడియా వార్తాపత్రికలు, మరియు సోషల్ మీడియా సైట్‌లు తయారు చేసే విధంగా శిక్షణ ఇచ్చి, ఉన్నత చదువులు,ఉద్యోగ,ఉపాధి అవకాశం పొందుకునే విధంగా విద్యార్థులు తయారుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి. వాణి మేడం గారు,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ .కే. వి బిక్షమయ్య,ఏ. మనోహర్, బి. శ్రీనివాస్, సుచరణ్, మహేష్,కృష్ణ ప్రసాద్, జగన్నాదం, రవీందర్,రమ్య, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో ఈవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షిక మహోత్సవం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల



చిట్యాల మార్చి 04(విజన్ ఆంధ్ర); చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున సుప్రభాతము పంచామృతాలతో క్షీరాభిషేకం గణపతి పూజ స్వస్తి వాచనము మంటపారాధన నిర్వహించారు. అనంతరం దుర్గా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కౌన్సిలర్లు జేరిపోతుల సత్యనారాయణ,కుక్కల మోహన్,కోనేటి ఎల్లయ్య, బొబ్బలి సందీప రెడ్డి,గాలి యాదమ్మ లింగయ్య,నాగిళ్ళ సుధాకర్,డిసిసి జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,పాటి నర్సిరెడ్డి,పాటి మాధవరెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,బెల్లి సత్తయ్య,ఎద్దులపురి కృష్ణ,

పిశాటి భీష్మా రెడ్డి,సిలివేరు శేఖర్,ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు,కమ్మంపాటి సతీష్,మెట్టు మనోహర్,సల్లరాజు,ఆలయ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి,గంజి వెంకటేశం,వరకంతం నర్సిరెడ్డి,రుద్రరపు లింగస్వామి,జిట్టా సాయిలు,వనమా నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్
### - మద్యపాన నిషేధంపై తీర్మానం



చిట్యాల మార్చ్ 04(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో మద్యం,మత్తు పదార్థాల విక్రయాలు నిషేధిస్తూ గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ ఆధ్వర్యంలో తీర్మానం చేయబడింది. గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం షాపుల యజమానులను పంచాయతీ కార్యాలయం వద్ద కి పిలిపించి గ్రామ అభివృద్ధి యువత సంక్షేమం కోసం మద్యం విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని సర్పంచ్ కోరడంతో ఆయన పిలుపు మేరకు బెల్ట్ షాప్ నిర్వాహకులు మధ్యము మత్తు పదార్థాలు విక్రయం జరుపబోమని సర్పంచ్ సమక్షంలో లిఖితపూర్వకంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయం. ప్రజల నుంచి మహిళా సంఘాల నుంచి యువత నుంచి పెద్ద ఎత్తున ఈ నిర్ణయం పట్ల విశేష స్పందన వస్తుంది. యువత సన్మార్గంలో నడిచేందుకు గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు. మద్యపాన నిషేదిత గ్రామంగా తీర్చిదిద్దడంమే నా లక్ష్యం. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయాల నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారుల సమావేశం...

బోధన్, మార్చి04 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం కార్యాలయంలో చేపట్టిన సమావేశంలో నీరు- వేసవి కార్యాచరణ ప్రణాళిక తయారీని, సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడానికి, విద్యుత్ ఛార్జీలను తగ్గించడానికి, మోటార్ల దీర్ఘాయువును మెరుగుపరచడానికి 1 హెచ్పీ 5 హెచ్పీ మోటార్ల వద్ద కెపాసిటర్లను బిగించి పరిష్కరించేందుకు చర్యల చేపట్టాలని సమీక్ష చేపట్టారు. పారిశుధ్యాన్ని నిర్ధారించడం, రెసిడెన్షియల్ పాఠశాలల్లో దోమతెరలను ఏర్పాటు చేయడం వంటి దోమల నిరోధక చర్యలు, పాఠశాలల్లో కొత్తగా మంజూరు చేయబడిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. భవిత కేంద్రాలలో సమీక్షించిన సౌకర్యాలు సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలపై సమీక్ష చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుక కొరతను పరిష్కరించడంపై, యూరియా సరఫరాను సమీక్షించారు. పీర్,ఆర్డీ, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద కార్మిక ఓటింగ్‌ను సమీక్షించారు. వేసవిలో పారిశుధ్యం, పన్ను వసూలు, నీటి సరఫరా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్,ఎంపీడీవో, ఎంపీఓ, ఎంఈఓ, ఐసీడీఎస్, ఏఈపిఆర్, ఏఈఆర్డబ్ల్యూఎస్ ఏఈఎంబి, ఏపిఎం, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## గాజులపల్లిలో కార్మికుల మధ్య ఘర్షణ

### - ఆటపట్టింపులు వివాదానికి దారి ఒకరు కోమాలో మరొకరు రిమాండ్‌కు

దౌల్తాబాద్, మార్చ్ 4 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో కార్మికుల మధ్య నెలకొన్న వ్యక్తిగత విభేదాలు తీవ్ర ఘర్షణకు దారితీశాయి. ఒకరు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లగా, మరొకరిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ మల్లెల కృప వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కోర్నాల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమృత్ లాల్ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు సమాచారం. కోర్నాల్ తరచూ అమృత్ లాల్‌ను ఆటపట్టిస్తూ ఉండేవాడని తోటి కార్మికులు చెబుతున్నారు.

ఈ క్రమంలో సోమవారం సాయంత్రం పని సమయంలో కోర్నాల్, అమృత్ లాల్ ముఖానికి సిమెంట్ రాస్తూ అతని అంగి పట్టుకుని గుంజినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో అవమానంగా భావించిన అమృత్ లాల్ ఆగ్రహంతో అక్కడే ఉన్న పారతో కోర్నాల్ తలపై బలంగా కొట్టాడు. దాంతో కోర్నాల్‌కు తీవ్ర రక్తస్రావం జరిగి అపస్మారక స్థితిలో కుప్పకూలాడు. గాయపడిన కోర్నాల్‌ను సహచరులు సమీప ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతను కోమాలో ఉన్నట్లు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అమృత్ లాల్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఘనంగా సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



## - మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేగా వేములను కలిసిన సుందర్

చిట్యాల మార్చి 4(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని అంబికా రాజరాజేశ్వరి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సుందర్ కి కేక్ తినిపించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. వట్టిమర్తి వద్ద ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు తనకు చేతనైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తూనే ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కాటం వెంకన్న, ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు వార్డు మెంబర్లు మల్ల పరమేశ్వరి ప్రశాంత్ దేశపాక మధు, వలిగొండ లింగమ్మ సోమయ్య శ్రీశైలం పొలిమేర దశరథ కొలిమిర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రోక్షణ అనంతరం తెరుచుకున్న శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం..!

మహాదేవపూర్, మార్చి 04 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఆగమ శాస్త్ర ప్రకారం బంధించారు.

గ్రహణ విముక్తి అనంతరం బుధవారం తెల్లవారుజాము నుంచే అర్చకులు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉప ప్రధాన అర్చకుడు పనింద్ర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు ప్రధాన ఆలయం తో పాటు అనుబంధ ఆలయాలలో కూడా ప్రాతఃకాలంలో సంప్రోక్షణ చేపట్టారు.

అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి సంప్రోక్షణ గావించారు. అలాగే శ్రీ శుభానంద దేవి, జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు అభిషేకాలు చేసి విగ్రహాలకు సంప్రోక్షణ



నిర్వహించారు.

తదుపరి నూతన వస్త్రధారణ, అలంకరణ కార్యక్రమాలు పూర్తి చేసి ఉదయం 7:00 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచారు. దర్శనానికి వచ్చిన భక్తులు చంద్రగ్రహణ విముక్తి సందర్భంగా నవధాన్యాలను వేద పండితులకు దానం చేశారు.

# అక్కన్నపేటలో కనువిప్పు కార్యక్రమం

## ప్రజల్లో అవగాహన కల్పించిన స్థానిక పోలీసులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 4 ప్రజల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల పోలీసులు కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద 'కనువిప్పు' అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, ఈ కార్యక్రమంలో సబ్ ఇన్ స్పెక్టర్ ప్రశాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలు, సైబర్ మోసాలు మరియు ఇతర సామాజిక అంశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే నేర రహిత సమాజాన్ని నిర్మించగలమని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,



ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం...

## ఇద్దరికి గాయాలు ఆస్పత్రికి తరలింపు...

విజన్ ఆంధ్ర :శంకర పట్నం: ఆగి ఉన్న కారును ఢీకొన్న కొద్దిచక్ర వాహనం ఇద్దరికీ గాయాలైన ఘటన కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని అంబాల పూర్ గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం అంబాలాపూర్ గ్రామం నుండి కరీంనగర్ వైపుకు వెళుతున్న ఓ కారు అంబాల్ పూర్ శివారులో జాతీయ రహదారి బైపాస్, అండర్ పాస్ సమీపంలో ఒక కారు ఆగి ఉండగా, వెనుక నుండి హుజురాబాద్ నుండి కరీంనగర్ కు వెళ్తున్న ద్విచక్ర వాహన దారులు ఢీకొనడంతో కరీంనగర్ పట్టణానికి చెందిన వంశీ, అజిత్ అనే వ్యక్తులకు గాయాలు కావడంతో 108 వాహనానికి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని, గాయపడిన వ్యక్తులకు ప్రథమ చికిత్సను అందించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించినట్లు తెలిపారు.



# కారేపల్లి మండలానికి కోటి 50 లక్షల ఎంపీ నిధులు మంజూరు

కారేపల్లి,మార్చ్ 04(విజన్ ఆంధ్ర) : ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి నిధుల నుండి కారేపల్లి మండలానికి ఒక కోటి యాభై లక్షల నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి గాను మంజూరు చేశారని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రేగులగూడెం 7 లక్షలు,బజ్యా తండా 10 లక్షలు,భాగ్యనగర్ 4లక్షలు,అప్పాయిగూడెం 9లక్షలు, బోటితండా5 లక్షలు,చీమలపాడు 5 లక్షలు,పాత కమలాపురం 10 లక్షలు,చిన్న మదం పల్లి 15 లక్షలు,దుబ్బతండ 5లక్షలు, గిద్దవారిగూడెం 5 లక్షలు,మాదారం 10 లక్షలు, మాణిక్యారం 14 లక్షలు,కమలాపురం 5 లక్షలు,కారేపల్లి 18.50 లక్షలు,రావోజీ తండా 14 లక్షలు,మంగలి తండా 5 లక్షలు,పేరుపల్లి5 లక్షలు,రేలకాయలపల్లి 5 లక్షలు, సీతారాంపురం 5లక్షలు,సూర్యాతండ5లక్షలు,ఉసిరికాయలపల్లి 5 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. మండల అభివృద్దే తమ ధ్యేయం అని,రానున్న రోజుల్లో మండల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న, నాయకత్వం లో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి కృషి తో మరిన్ని నిధులు తీసుకువస్తామని అన్నారు. తమ మండలానికి కోటి యాభై లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ రఘురాం రెడ్డికి,మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఇమ్మడి తిరుపతిరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం

వేములవాడ ఆర్ సి మార్చి 04 (విజన్ ఆంధ్ర) : భారత యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మై భారత్ కార్యక్రమం ద్వారా అగ్రహారం గ్రామంలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) మైదానంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు మార్చి 6, 2026 నుండి మార్చి 7, 2026 వరకు రెండు రోజుల పాటు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం, షాట్‌పుట్, బ్యాడ్మింటన్, చెస్ వంటి విభిన్న క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయి. 18 నుండి 30 సంవత్సరాల లోపు వయస్సు గల పురుషులు మరియు మహిళలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు గంగిపెల్లి స్వామి కుమార్ కోరారు. రిజిస్ట్రేషన్ కోసం క్రింది నిర్వాహకులను సంప్రదించవచ్చు, దొంతర వేణి హరీష్: 8688295297, జూపల్లి రవి తేజ: 9347461020, వాలంటరీ మారం గణేష్: 8978583002. జిల్లా స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది ఒక మంచి అవకాశం కావడంతో యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.



# నాగులమ్మ అమ్మవారిని తీసుకొస్తున్న పూజారులు

**ప్రధాన పూజారి నాగ రమేష్**

**యెర్రెట్టల గుట్ట నుండి సడాలమ్మ ను తెచ్చిన పూజారులు**

**గోదావరి పుణ్య స్నానాలు ఆచరించిన పూజారులు వడ్డెలు**

**మంగపేట మార్చి 4 విజన్ ఆంధ్ర రిపోర్టర్**

మంగపేట మండలం రాజుపేట వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ జాతర రెండో రోజు బుధవారం నాగులమ్మ సడాలమ్మ రాకతో జాతర ముఖ్య ఘట్టం ప్రారంభమైంది ఉదయం 11గంటలకు నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు వడ్డెలు సమీపంలో ఉన్న గండోర్రె గుట్ట ప్రాంతంలో సుమారు రెండు గంటలకు పైగా నాగులమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే సమయంలో యెర్రెట్టల గుట్ట వద్దకు వెళ్ళిన పూజారులు సడాలమ్మ కు పూజలు చేసి నాగులమ్మ ను సడాలమ్మ ను అర్థి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ తీసుకు వచ్చి లక్ష్మి నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ కు చెందిన డాలు జెండాలతో ఎదుర్కోలు చేసుకొని

అనంతరం రమణక్కపేట సమీపంలో గల గోదావరి నది వద్దకు చేరుకొని పూజారులు ఏడు చెలిమలు తీసి వివిధ రకాల దళాలతో అభిషేఖాలు పుణ్యస్నానాలు నిర్వహించారు. అనంతరం నాగులమ్మ ఆలయానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టించారు రాత్రి 8 గంటలకు చుంచుపల్లి గ్రామం నుండి అమ్మవారికి చెందిన అవిరేణి కుండలను ఆదివాసీ మహిళలు ఆలయానికి సమర్పించారు ఆలయ ధర్మకర్త మేనేజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా పూజారులు సోడి సత్యం కుర్సం పుల్లయ్య కట్టం సమ్మక్క



చౌళం భవాని,

మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్ మూయబోయిన శివ తుర్స చిన్నబ్బాయి కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి మడకం రాజేశ్వర్ రావు చౌళం వెంకటేశ్వర్లు కొమరం మాధవ రావు, కొమరం పాపారావు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 4 మార్చి 2026 కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం లో హోలీ పండుగను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు, సభ్యులు దేవాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రంగుల ఆటలతో హోలీ సంబరాలు ఉత్సాహంగా కొనసాగాయి.

ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో, వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు సహా ఆర్యవైశ్య కుటుంబాలు భారీ సంఖ్యలో పాల్గొని రంగుల హారతులతో, పరస్పరం రంగులు చల్లి ఐక్యతను చాటుకున్నారు.

హోలీ పండుగ విశిష్టతను వివరించిన నిర్వాహకులు, చెడు పై మంచి గెలుపుకు, విభేదాలపై ఐక్యతకు ప్రతీకగా హోలీని భావిస్తారని తెలిపారు. పరస్పర క్షమాభావం, స్నేహసౌభ్రాతృత్వం, సమాజంలో సామరస్య భావం పెంపొందించేందుకు ఈ పండుగ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వారి సమక్షంలో జరిగిన ఈ వేడుకలు అందరికీ మరపురాని అనుభూతిని అందించాయి.

చివరిగా రంగుల హోలీ ఆనందాలు ప్రతి ఇంట సంతోషం, శాంతి, ఐశ్వర్యాలు నింపాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి సెమినార్కు ఎంపికైన భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వాణి కి ఘన సన్మానం



కొల్లాపూర్ మార్చి 4 : (విజన్ ఆంధ్ర) : రాష్ట్రస్థాయి సెమినార్కు పెంట్లవెల్లి గర్ల్స్ హై స్కూల్ నుండి భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వాణి ఎంపిక కావడం ఎంతో సంతోషదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. తమ పాఠశాల నుండి సాంకేతిక ప్రపంచంలో మరుతున్న పరిస్థితుల్లో విజ్ఞాన శాస్త్ర విద్య యొక్క పాత్ర అనే అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్కు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఎంపికైన పెంట్లవెల్లి జిల్లా పరిషత్ గర్ల్స్ పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వాణి నీ గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు ఆమెను అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెంట్లవెల్లి గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న చలమల్ల వెంకటలక్ష్మారెడ్డి ఔషధవిరాళం

**-కోదాడ పశు ఔషధ బ్యాంక్ నకి వరుసగా మూడవ నెల విరాళం**

**-చలమల్ల వెంకట లక్ష్మారెడ్డి దానగుణం వెలకట్టలేనిది.**

**-అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి.పెంటయ్య.**

కోదాడ, మార్చి 04 (విజన్ ఆంధ్ర) : ఎవరైనా దానగుణం తో ఒకసారి విరాళమిస్తారు, లేదంటే సంవత్సరానికోసారి ఇస్తారు. అదే పశువులకోసం అయితే ఇలాంటి దాతలు అత్యంత అరుదు. వీరు మాత్రం పశు ఆరోగ్య సేవే పరమావధిగా భావించి జనవరి నుండి ప్రతీ నెలా క్రమం తప్పకుండా నెలకి అయిదు వేల రూపాయల అత్యవసర పశు ఔషధాలను కోదాడ పశు ఔషధ బ్యాంక్ నకు అందజేయడం అత్యంత విశేషం. వివరాల్లోకి వెళ్తే కోదాడ పట్టణంలో. నీటిపారుదల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, సత్యసాయి సేవాట్రస్ట్ జిల్లా కమిటీ సభ్యులు చలమల్ల వెంకటలక్ష్మారెడ్డి మూగజీవాలపై అనిర్వచనీయమైన ప్రేమాభిమానాలతో పశు ఔషధ బ్యాంక్ నకు ఈ నెల కూడా పశు ఔషధాలను విరాళంగా అందించి జీవులపై ప్రేమాభిమానాలు పంచుతున్నారు .గతం లో పశు ఔషధాలతో పాటు ఇంతవరకు ఎవ్వరూ అందించని విధంగా ఇండైరెక్ట్ ఆప్తాల్మోస్కోప్ సైతం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం మూగజీవాలకోసం, వాటి యజమానులపై ఆర్థికభారం తగ్గించి పశుపోషణ లాభసాటిగా మార్చడం కోసం తన వంతుగా నిరంతరం కొనసాగుతున్న చలమల్ల వెంకటలక్ష్మారెడ్డి దాతృత్వం వెలకట్టలేనిది అని అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశంసించారు . ఔషధపంపిణీ కార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా. భూక్యా మధు, అనంతగిరి మండల పశువైద్యాధికారి డా . సిరిపురపు సురేంద్ర, సిబ్బంది రాజు, చంద్రకళ , బాలచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలోని ప్రైవేట్ లాడ్జీలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

వేములవాడ టౌన్ మార్చి 04 ( విజన్ ఆంధ్ర ) : వేములవాడ పట్టణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. జాతర గ్రౌండ్ ప్రాంతంలోని ఒక ప్రైవేట్ లాడ్జీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటాన్ని గమనించిన లాడ్జీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ?సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అయితే ఇది హత్యనా లేక ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతుడు ఎవరు, ఎక్కడి నుండి వచ్చారు అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.



# అంత్యక్రియల్లో పాల్గొన్న వాకిటి అనంతరెడ్డి



యాదాద్రి మార్చి 04 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల యాదయ్య కుమార్తె ఐశ్వర్య మనవరాలు ఝాన్సీ మనుమడు పండు మృతి చెందడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి యాదయ్య కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సామ రాంరెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ నాయకులు పులిపలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందజేసిన:మేడి హరికృష్ణ

చిట్యాల మార్చ్ 04(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొద్ది రోజుల క్రితం విద్యార్థులకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నర్రా సురేందర్ రెడ్డి సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం పది మంది విద్యార్థులకు కళ్ళజోడు అవసరం అని తెలిపారు.ఆ పదిమంది విద్యార్థులకు బుధవారం నాడు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ చేతులమీదుగా కళ్ళజోళ్లను విద్యార్థులకు అందజేయడం జరిగింది.అనంతరం నర్ర సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికి కళ్ళు చాలా ప్రధానమైనవి వాటిని జాగ్రత్తగా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు విటమిన్ ఏ కలిగిన పదార్థాలను పాలు గుడ్లు ఆకుకూరలు బాగా తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

జహీరాబాద్ మార్చి 04 (విజన్ఆంధ్ర) : కోహిర్ మండల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంకు చెందిన కవంపల్లి రాచయ్య (సన్నాఫ్ చంద్రయ్య) తన భార్య అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఆయన భార్య కవంపల్లి కృష్ణవేణి (30) ఈ నెల ఫిబ్రవరి 26న ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిందని తెలిపారు. బంధువులు, చుట్టుపక్కల వారు మరియు స్నేహితుల వద్ద ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కృష్ణవేణి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

### నిరుపేదల సొంతింటి కల

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

### - సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 04 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొనమైన రజిత షాదుల్లా ఇంటి నిర్మాణనికి భూమి పూజలో సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి పాల్గొని, కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోపియడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని, కార్యకర్తలకు ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్, మల్లేష్, ఒగ్గు లస్మయ్య, ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ లక్ష్మణ్, దేగల స్వామి, ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి ఇచ్చిన విద్యా రిపోర్టును స్వాగతిస్తున్నాం!

## -ఆకునూరి మురళి పై ప్రతి పక్షాల విమర్శలు వెంటనే మానుకోవాలి!!

కొల్లాపూర్ మార్చి 4 : (విజన్ ఆంధ్ర) విద్య శాఖ చైర్మన్ ఆకునూరి మురళి కమీషన్ సభ్యులు కలిసి తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందిచలని ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కి చైర్మన్ గా ఉన్న ఆకునూరి మురళి తో పాటు 12 మంది పిహెచ్డి స్కాలర్లు ఇప్పుడు ఉన్న ప్రభుత్వ విద్యా విధానంపై ఉపాధ్యాయుల బోధనపై ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులపై విద్య శాఖ కమిటీ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలను తిరిగి అధ్యయనం చేసి విద్యార్థుల తల్లిదండ్రుల అలాగే ప్రజల ఉద్దేశలు , అభిప్రాయాలు తెలుసుకొని, వాళ్లు చెప్పిన వాస్తవాల రిపోర్టునే ప్రభుత్వనికి నివేదిక అందించటం జరిగింది అని అందులో ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని ఎక్కడ మెన్షన్ చేయలేదని , కొత్తగా రిక్రూట్మెంట్ అయ్యే ఉపాధ్యాయుల జీతాల విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కనపర్చిందని , ఈ విషయాన్ని అవసరమైన చర్చగా ప్రతిపక్షాలు ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్నారు అని యాపట్ల డిప్యూటీ సర్పంచ్ పబ్బతి అజయ్ కుమార్ అన్నారు. అలాగే టీచర్ ల కి జీత బత్యాలు ఎక్కువ , పాఠశాల పరిసరాలు అపరి శుభ్రంగా ఉన్నాయ్ అలాగే పాఠశాల లో కనీస వసతులు లేవు అని విద్యార్థులకు మంచి చదువు అందించాలి అని తేల్చిందే తప్ప, ఈ విషయాన్ని ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా భూతద్దాం లో చూపిస్తూ ఆకునూరి మురళిని ఒక దోషిని చూస్తున్నట్లు చూపిస్తూ ఒక నిజాయితీ గల రిటైర్డ్ ఐఏఎస్ పై అబండలు చేయటం వలన మీకు కలిగే ప్రయోజనం కేవలం మీ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం మాత్రమే. అని పబ్బతి అజయ్ కుమార్ అన్నారు.



# మట్టి రోడ్డుకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్,ఉప సర్పంచ్ తిమ్మప్ప



గద్వాల మార్చి 4 ( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో బుధవారం ఎల్కూర్ నుండి పూడూర్ వరకు వెళ్లే రోడ్డు బాగాలేనందు వల్ల రైతులు వారి పొలాలకు పోవ డానికి ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. ఆ రోడ్డు కోసం రైతులు కొన్ని సంవ త్సరాలుగా అనేక ప్రయత్నాలు చేశారు. కానీ నేడు సర్పంచ్ రోడ్డు కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు తమ భాదలు నేటితో తీరాయని అక్కడ పొ లాలు ఉన్నరైతులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నంబర్స్ రంగస్వామి, సోమ సుందర్, రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

### గురుకుల విద్యార్థి రాజ్ కుటుంబన్ని

# ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలలీ

### - జాంబావ సేన జిల్లా అధ్యక్షులు వైఎస్. ఏసన్న



గద్వాల మార్చి 4 (విజన్ ఆంధ్ర) రంగారెడ్డి జిల్లా షాద్ టీవీ నగర్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుతున్న రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులో ఈత కొట్టడానికి వెళ్లి గల్లంతై చనిపోయాడు. ఈ విషయం పై జోగులాంబ గద్వాల జిల్లా జాంబావ సేన అధ్యక్షులు వైఎస్ ఏసన్న మాట్లాడుతూ
పేద కుటుంబంలో పుట్టిన బిడ్డ ఉన్నంత చదువుల కోసం ఎంతో కష్టపడి పిల్లలను చదివించి దూర ప్రాంతానికి పంపిస్తే శవమై తిరిగి వస్తాడని కలలో కూడా ఆ కుటుంబము అనుకోలేదు, చనిపోయిన ఆ కుటుంబానికి తీరని బాధ అని అన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే అ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పురాతన దేవాలయం పునర్నిర్మాణానికి ఎన్ఆర్ఐ రవి సహకారం

అనంతగిరి, మార్చి 03 (విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పరిధిలోని పాలవరం గ్రామంలోని పురాతన బాల ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి సుమారు రూ.30 లక్షలకు పైగా స్వంత నిధులతో ఆలయ పునర్నిర్మాణ బాధ్యతలు తీసుకోవడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సంవత్సరాలుగా పాడైపోయిన ఈ దేవాలయాన్ని ఆధునిక సౌకర్యాలతో పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు.బుధవారం గుడి స్లాబ్ పనులను గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్ గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా పూజలు చేశారు. ఆలయ గర్భగుడి, ముఖ మండపం, ప్రాకారం తదితర నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తిచేసి మహాసంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు గ్రామస్థులు సన్నాహాలు చేస్తున్నారు. ఆలయం పునర్నిర్మాణం వల్ల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడుతుందని వారు పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి, దేవాలయాల పరిరక్షణలో ఎన్ఆర్ఐ రవి చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఆయనకు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.





# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లైన్మెన్ దివాస్ కార్యక్రమం..

## సబ్ డివిజన్, ఏడిఈ శ్రీనివాస్..

మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధి లోని మరిపెడ,ఎల్లంపేట, చిన్నగూడూరు, నర్సింహుల పేట సెక్షన్లు లో లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థలో పని చేస్తున్న కటర్స్ నుంచి ఫోర్ మెన్ వరకు వివిధ హోదాల్లో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్క సిబ్బందిని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖలో పని చేసి ప్రాణాలు కోల్పోయిన వారికీ నివాళులు అర్పించడం జరిగిందని, విద్యుత్ శాఖలో గాలి, వర్షం, వరదల్లో రేయింబవాళ్ళు పనిచేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందజేస్తూ నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్న సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందచేయడమైనది. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. భద్రతా సూత్రాలను పాటిస్తూ వినియోగదారులకు అందుబాటులో వుంటూ మెరుగైన సేవలను అందచేయాలిసిందిగా కోరారు. కార్యక్రమం లో ఆయా సెక్షన్ విద్యుత్ శాఖ ఏఇలు ఏ,పావని, ఎం,డీ, రూబీన, పాండు మరియు ఎండీ. జహూర్ పాషా, స్థానిక విద్యుత్ ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కరాటే టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేత




వెంకటాపురం నూగూరు మార్చి 04 (విజన్ ఆంధ్ర ) : రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ సూర్య షో టోకాన్ కరాటే-డూ- స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా, తాడ్వాయి మండలం రెడ్డిగూడెం గ్రామం లో ఈనెల మార్చి 01 ఆదివారం నిర్వహించిన కరాటే టోర్నమెంట్ లో వెంకటాపురం మండల కేజీబీవీ, చిరుతపల్లి1, చిరుతపల్లి2 పాఠశాలలకు సంభందించిన విద్యార్థులు గెలుపుపొందారు . గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ , ,బ్రాజ్ మెడల్స్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు . కరాటే మాస్టర్ గొందిహనుమంత్ , తదితరులు పాల్గొన్నారు.

# హల్దీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి

మరిపెడ,విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సుంకరి ఉమ శ్రీనివాస్ దంపతుల కుమార్తె డా..సుష్మ హల్దీ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల ఉపేందరు (ప్రజాపతి), దూకుంట్ల వెంకన్న, గంధసిరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# మరిపెడ కొండ సముద్రం కట్ట పై రహదారి పనులను తక్షణమే పూర్తి చేయాలి..

## సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్..



మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొండ సముద్రం కట్ట పై రహదారి వేంటనే పూర్తి చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. కొండ సముద్రాన్ని మినీ ట్యాంక్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటిస్తూ కట్ట పైభాగంలో ఉన్న ప్రధాన రహదారిని తొలగించిన విషయం ప్రజలకు తెలిసిందే. అయితే రహదారి తొలగించిన తరువాత ఇప్పటివరకు పునర్నిర్మాణం చేపట్టకపోవడం దురదృష్టకరం.

ఈ పనులు గతంలో ప్రభుత్వం (బిఆర్ఎస్) కాలంలో ప్రారంభమయ్యాయి. కానీ సరైన పర్యవేక్షణ లేకపోవడం, ప్రణాళికా లోపాలు, నిర్లక్ష్య ధోరణి కారణంగా పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. అభివృద్ధి పేరుతో తొలగించిన రహదారి ఇప్పటికీ పునరుద్ధరించబడక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కొత్త తండా,కౌన్సల్ బోర్డు తండా, బోడ తండా ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు ఈ రహదారి అత్యంత ముఖ్యమైన మార్గం. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు,రైతులు, మహిళలు,వృద్ధులు ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం రహదారి సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే వారు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే స్పందించాలని మనవి చేస్తున్నాము. సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కొండ సముద్రం కట్ట పై రహదారిని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నాము.

ప్రజల రాకపోకలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. ప్రజలు రైతులుఉపయోగించే ఈ రహదారి వేంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు,

# తుర్కపల్లిలో మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఈజిఎస్ (జు+టా) పథకం ద్వారా నిర్మించనున్న మహిళా భవనానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ గూడెపు వెంకటేష్, సీసీ శ్రీనివాస్, సీఏ నగునూరి జమున, కార్యదర్శి పరశురాములు హాజరయ్యారు. అలాగే వార్డు సభ్యులు సాయి కుమార్, మచ్చ శిరీష్ సుమన్, కర్రోళ రోజా నవీన్, బోడెల్లి పద్మ మైసయ్య, నగునూరి సత్యచంద్రం పాల్గొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కషోల్ల దుర్గప్రసాద్, గ్రామశాఖ జోగిల్లి నాగరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అంకాని అశోక్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది అంజయ్య, అంకని భాను, మురళి, మచ్చ లింగం, రంజిత్, ప్రవీణ్, ఎల్లయ్యతో పాటు మహిళా సంఘం నాయకులు అనూష, లావణ్య, సాంతవ్వ, వజ్రవ్వ, పద్మ, మంజుల, దేవవ్వ మరియు ఇతర గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. మహిళల సామాజిక, ఆర్థిక పురోగతికి ఈ భవనం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నెంటూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఏకగ్రీవం

**- రాష్ట్రంలోనే ఎక్కువ జనాభా గల ముదిరాజులు**

**- ముదిరాజ్ లను బి సి డి నుండి ఏ లోకి మార్చాలి**



గజ్వేల్ నియోజకవర్గం, 04 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలం నెంటూర్ మధుర గ్రామమైన రామసాగర్ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఎన్నికలలో భాగంగా నూతనంగా అధ్యక్షులుగా లింగ శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా కిచ్చుగారి పాండు ముదిరాజ్ , పెద్దమ్మ తల్లి గుడి ఆలయ అధ్యక్షుడిగా నీరుడి నాగరాజు ఉపాధ్యక్షునిగా లింగ ఆంజనేయులును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ మా గ్రామంలో ముదిరాజ్ సంఘం సభ్యులందరం కలిసి సొంతంగా ఎవరి ప్రమేయం లేకుండా పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మించుకున్నామని, ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ముదిరాజులను గుర్తించలేదన్నారు. ఇప్పటికైనా మా గ్రామంలో ముదిరాజులను గుర్తించి మాకు ముదిరాజ్ భవనము నిర్మించుకోవడానికి నిధులను సమకూర్చాలని కోరారు. ముదిరాజ్ సంఘం సభ్యులకు ఇలాంటి ఆపద వచ్చిన వెను వెంటనే ఉంటూ సంఘం సభ్యుల సమక్షంలో తీరుస్తానని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు ప్రత్యేక గుర్తింపు లేదని ముదిరాజులందరినీ ఐక్యతతో ఉండాలని, రాజకీయ కతీతంగా అభివృద్ధి బాటలో ముందుకు నడవాలని సూచించారు. ముదిరాజులను బి సి డి నుండి బి సి ఏ కు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్ సంగం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులుగా లింగ కిష్టయ్య ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు నీరుడి చంద్రం ముదిరాజ్, మత్స్యసహకార సంఘం అధ్యక్షులు కిచ్చుగారి స్వామి ముదిరాజ్, పెద్దమ్మతల్లి గుడి మాజీ అధ్యక్షులు, నెంటూర్ గ్రామ తాజా వార్డు సభ్యులు కిచ్చు గారి రమేష్ ముదిరాజ్, నీరుడు బిక్షపతి ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ లింగ నాగరాజు ముదిరాజ్, కోశాధికారి జగ్గారి జానీ ముదిరాజ్, సభ్యులు జగ్గారి కుమార్ ముదిరాజ్, నిరుడి భాస్కర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగం సాధించిన యువకుడు



పెన్ పహాడ్, మార్చి 4 ( విజన్ ఆంధ్ర) : తండ్రి వ్యవసాయ కూలీ, కొడుకుని కష్టపడి చదివించి ఉన్నత ఉద్యోగంలో చూడాలనుకున్నాడు. తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో శ్రమించి ఉద్యోగం సాధించిన మండల పరిధిలోని సింగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన పేర్ల మహేష్ యాదవ్ ఇటీవల విడుదల చేసిన బ్యాంకింగ్ ఐబీపీఎస్ సెలక్షన్లలో తన ప్రతిభను చాటి జనరల్ కోటాలో ఐబీపీఎస్సీలో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ గా ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు పేర్ల లింగయ్య– రేణుక వ్యవసాయ ఆధారిత కుటుంబం. వీరు వ్యవసాయం చేస్తూ తన కుమారుని కష్టపడి చదివించారు. తన తండ్రి కుమారుడు మహేష్ చదువు కొరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 40 కిలోమీటర్ల వరకు ప్రతిరోజు పాఠశాలలో పంపించడం మళ్ళీ తీసుకొని రావడం. తన చదువు కొరకు ఎంతో కష్టపడ్డ తన తండ్రికి తాను ఉద్యోగం సాధించి తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలి అనుకొని. ఎంతో కష్టపడి చదివి జనరల్ కేటగిరీలో ఉద్యోగం సాధించాడు. గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు పేర్ల మహేష్ ని ఘనంగా శాలువాతో అభినందించారు.

## కేసారం వార్డులో మౌలిక వసతుల పరిశీలన..



చేవెళ్ల,మార్చి 04 (విజన్ ఆంధ్ర): ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేస్తామని చేవెళ్ళ మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు (కేసారం)లో బుధవారం మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఎం. ప్రశాంత్ కుమార్‌తో కలిసి పర్యటించారు. వీధి దీపాల పనితీరును పరిశీలించి లోపాలను గుర్తించారు. పనిచేయని లైట్లను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. పాత బోర్ల స్థితిని సమీక్షించారు. వాడుకలో లేని బోరుకు ఫ్లషింగ్ చేయిస్తామని వెల్లడించారు. స్మశాన వాటికలో వాటర్ ట్యాంకర్, నల్లాలు, అవసరమైన బండలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పనులు ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల మార్చ్ 04(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలము బొంగొని చెరువు ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల విద్యార్థులకు చక్కని బోధన అందించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామిడి సాయి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, చంద్రకళ,సంధ్య,అంగన్వాడి టీచర్లు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పోలీస్ కమీషనర్..



బోధన్, మార్చి04 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ జామ మసీద్‌లో మజీద్ కమిటీ అధ్యక్షుడు గుల్షని ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముక్తి జావేద్ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి బోధన్‌కు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, కృష్ణ, ఎస్సై హబీబ్, మజీద్ కమిటీ సభ్యులు మహబూబ్ గుల్ షాని, సయ్యద్ జాకీర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక ఎమ్మెల్యే వేములపై విమర్శలు: కాంగ్రెస్ నాయకులు

**-ఎమ్మెల్యే వేములపై చిరుమర్తి చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి**



చిట్యాల మార్చ్ 04(విజన్ ఆంధ్ర) ; నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఆరోపణలు చేయడం తగదని జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వంపై చేసిన విమర్శలను ఖండిస్తూ చిట్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి పోయి నకిరేకల్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశావో మాజీ ఎమ్మెల్యే తెలపాలని సందర్భంగా డిమాండ్ చేశారు.దళిత వ్యక్తినైన నన్ను ఇబ్బందులకు గురి చేయలేదా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 2 సీట్లు గెలిచి ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు చేస్తూ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా బురద జల్లే రాజకీయాలు మానుకొని వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీతా రమేష్ మాట్లాడుతూ అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి వైపు తీసుకెళ్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులందరికీ అందిస్తూ అభివృద్ధి చేస్తుందని నకిరేకల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేయడం తగదని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య,దేశపాక లతా రాజేష్,బొబ్బలి సందీప రాంరెడ్డి, నాయకులు పాటి నర్సిరెడ్డి,పాటి మాధవరెడ్డి,బెల్లి సత్తయ్య,గాలి యాదయ్య దాసరి నరసింహ మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన సీపీ

బోధన్, మార్చి 04(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య బోధన్ డివిజన్ రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కందకుర్తి త్రివేణి సంగమం పుష్కర ఘాట్లను బుధవారం సందర్శించారు. 2027 సంవత్సరంలో రాబోయే గోదారి పుష్కరాలను ఉద్దేశించి పుష్కర ఘాట్ల ఏర్పాట్లను పరిశీలించారు. మహిళలు దుస్తులు మార్చుకునే గదులు , పుష్కర ఘాటుకు వచ్చే, వెళ్లే దారులను, పార్కింగ్ ప్రదేశాలను నీళ్లలో ఎవరు కూడా మునిగి ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటులను చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి గత పుష్కరాల్లో ఏమేం లోటుపాట్లు ఉన్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు, ఇతర అవరోధాలు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట బోధన్ ఏ.సి.పి. శ్రీని వాస్ , బోధన్ రూరల్ సర్కిల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్.ఐ. కే.చంద్రమోహన్, కందకుర్తి సర్పంచ్ ఉపసర్పంచ్ నాగేష్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా బోనాల ఊరేగింపు

**- జాతరకు 32 ఏళ్ల చరిత్ర**

జహీరాబాద్ మార్చి 04 (విజన్ఆంధ్ర): ఝరాసంగం మండలం పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కుపేంద్ర పట్టణంగా పేరుగాంచిన ఈ గ్రామంలో జరుగుతున్న జాతరకు 32 ఏళ్ల చరిత్ర ఉంది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, వడిబియ్యం సమర్పణలు నిర్వహించి మహామంగళహారతితో కార్యక్రమాలు ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు దరువుల నడుమ బోనాల ఊరేగింపు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. రాత్రి 10 గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర ఆధారంగా నాటక ప్రదర్శన మొదటి భాగం ప్రారంభమైంది. ఈ నాటకాన్ని వీక్షించేందుకు భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు. బర్దిపూర్, కృష్ణాపూర్, మాచునూర్, చిలేపల్లి, మేదపల్లి, దేవరంపల్లి, ఏడాకులపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు భారీగా హాజరయ్యారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

గురువారం, మార్చి 5 - 2026




### పరకాల నుంచే..

# పొలిటికల్ ఎంట్రీ ..





కొండా దంపతుల్లాగే నేను..

మళ్లీ తెరపైకి చిట్టక్క..

కొండా సుస్మిత

సంచలన వ్యాఖ్యలు

3లో



### 99రోజుల ప్రజా పాలన - ప్రగతి పాలన

# విజవంతానికి పటిష్ట కార్యచరణ రూపొందించాలి

- వరంగల్ కలెక్టర్ సత్యశారద



2లో

### క్షేమంగా వెళ్లి ..

# లాభంగా రండి ..

భక్తి మార్గంలో అడుగులేయండి..

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



2లో

# 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

# విజయవంతానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా ప్రతినిధి 04 మార్చి(విజన్ ఆంధ్ర):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"ను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేసేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై అమలు విధానంపై దిశానిర్దేశం చేశారు. ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.

మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.

మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.

మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.

మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .

మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.

మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు.

వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

ప్రతి స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, రోజువారీ పర్యవేక్షణతో పురోగతిని సమీక్షిస్తున్నట్లు, పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరేలా కార్యక్రమాలను అమలు చేయాలని, గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

99 రోజుల ప్రణాళిక జిల్లాలో ఆదర్శవంతంగా అమలై రాష్ట్రానికి మాదిరిగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి (రెవెన్యూ), అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, నర్సంపేట, వరంగల్ ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పరకాల నుంచే పొలిటికల్ ఎంట్రీ..

**కొండా దంపతుల్లాగే నేను..**
**మళ్లీ తెరపైకి చిట్టక్క..**
**కొండా సుస్మిత సంచలన వ్యాఖ్యలు**








**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి04(విజన్ ఆంధ్ర)** :ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పరకాల నియోజకవర్గం నుంచే తన రాజకీయ ప్రస్థానం మొదలవుతుందని కొండా దంపతుల తనయ సుస్మిత బుధవారం ప్రకటించడం ఇక్కడి రాజకీయాల్లో కలకలం రేపింది. కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర వేదికగా తండ్రి కొండా మురళీతో కలిసి ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త చర్చకు దారితీశాయి. తన తల్లిదండ్రుల రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన చోటే తాను కూడా అడు గుపెడతానని, వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తానని సుస్మిత స్పష్టం చేయడంతో నియోజకవర్గ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఈ ప్రకటనతో అటు అధికార పార్టీలో ఇటు నియోజకవర్గ ప్రజల్లో సరికొత్త పొలిటికల్ హీట్ రాజుకుంది.

## -పట్టుదలగా కొండా కుటుంబం

పరకాల నియోజకవర్గంలో కొండా దంపతులకు మొదటి నుంచీ పట్టు ఉంది. ముఖ్యంగా వారి సొంత ఊరు 'వంచనగిరి' ఈ నియోజకవర్గ పరిధిలోని గీసుగొండ మండలంలోనే ఉండటం వారికి కలిసొచ్చే అంశం. తమ సొంత గడ్డపై మళ్లీ పట్టు సాధించాలని, తమ వారసురాలిని ఇక్కడి నుంచి అసెంబ్లీకి పంపాలని కొండా దంపతులు గట్టి పట్టుదలతో ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ లో ఉన్న సమయంలోనే సుస్మిత కోసం పరకాల టికెట్ ఆశించినా, అప్పట్లో సాధ్యపడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటం, కొండా సురేఖ మంత్రిగా కొనసాగుతుండటంతో తమ రాజకీయ వారసురాలిని బరిలోకి దింపేందుకు ఇదే సరైన సమయమని వారు భావిస్తున్నారు. గీసుగొండ తమ కుటుంబానికి అన్నం పెట్టిన ప్రాంతమని, కొమ్మాల స్వామి దయ వల్లే తాను మృత్యువు నుంచి బయటపడ్డానని మురళి భావోద్వేగంగా పలకడం ఇక్కడ గమనార్హం.

## - ఎమ్మెల్యే రేవూరికి చిక్కులు

కొండా ఫ్యామిలీ చేస్తున్న ఈ ప్రయత్నాలు పరకాల ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గానికి మింగుడు పడటం లేదు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య కొంతకాలంగా అంతర్గత పోరు సాగుతోంది. స్థానిక ప్రొటోకాల్ విషయంలో గానీ, అభివృద్ధి పనుల విషయంలో గానీ ఇరు వర్గాల మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయి. గతంలో మంత్రి ఓఎస్టీ సుమంత్ వ్యవ హారంలో పోలీసులు ఆమె ఇంటికి వెళ్లినప్పుడు సుస్మిత స్వయంగా అడ్డుకోవడం, నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును విమర్శించడం వంటి ఘటనలు పార్టీలో సెగ పుట్టించాయి. ఇప్పుడు నేరుగా సీటుపైనే కన్నేయడంతో ఈ ఆధిపత్య మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక సీటు కోసం పోరాటం కాకుండా, జిల్లా రాజకీయాల్లో ఎవరి హవా సాగుతుందనే పంతానికి దారితీసింది.

## -కొండా అభిమానుల్లో జోష్

వారసురాలి ఎంట్రీపై కొండా మురళీ వ్యాఖ్యలు పార్టీ క్యాడర్లో జోష్ నింపుతున్నాయి. సుస్మిత తనకంటే ధైర్యవంతురాలని, కార్యకర్తల కోసం ఎవరినైనా ఎదిరిస్తుందని ఆయన పేర్కొనడం ద్వారా తన కూతురి దూకుడు స్వభావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. పరకాల ప్రాంతం తమకు పునాది అని, ఇక్కడి నుంచే తమ బిడ్డ ప్రస్థానం మొదలవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ఈ ప్రకటనతో పరకాలలో ప్రస్తుతం కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోయే ప్రమాదం ఏర్పడింది. ఒకవైపు సిట్టింగ్ ఎమ్మెల్యే తన పట్టు నిలుపుకోవాలని చూస్తుంటే, మరోవైపు కొండా ఫ్యామిలీ తమ అడ్డాను తిరిగి కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతోంది. రాబోయే రోజుల్లో ఈ ఆధిపత్య పోరు ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# క్షేమంగా వెళ్లి లాభంగా రండి..

**భక్తి మార్గంలో అడుగులు వేయండి**

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**వరంగల్ /నర్సంపేట మార్చి04(విజన్ ఆంధ్ర)**:భక్తి, ఐక్యత, ఆనందోత్సాహాల నడుమ నిర్వహించబడే కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం జాతరకు వివిధ గ్రామాల నుండి ప్రభ బండ్లతో బయలుదేరే భక్తులకు పెద్దలకు, నర్సంపేట డివిజన్ లోని నాయకులకు హృదయపూర్వక పిలుపునిచ్చారు.

క్షేమంగా వెళ్లి, లాభంగా తిరిగి రండి... భక్తి మార్గంలో అడుగులు వేయండి గాని, గొడవల దారిలో కాదు అనే సందేశంతో ప్రతి ఒక్కరినీ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రభలు కట్టుకొని స్వామి దర్శనానికి బయలుదేరే వారు ఆనందంతో పాటు బాధ్యతను కూడా మోసుకెళ్లాలని సూచించారు.జాతర అనేది కేవలం ఉత్సవం మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయం, గ్రామ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామం వరకు వచ్చే ప్రభ బండ్ల మధ్య పరస్పర గౌరవం ఉండాలని, ఎలాంటి కక్షలు, వివాదాలు, మాటల పట్టింపులు చోటుచేసుకోకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి అపార్థాలు పెద్ద గొడవలకు దారి తీసే ప్రమాదం ఉందని, అందుకే సహనం, సమన్వయం అవసరమని గుర్తుచేశారు.

భక్తి భావంతో స్వామి సన్నిధికి చేరే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా దర్శనం చేసుకుని, తమ కుటుంబాల కోసం, గ్రామాల కోసం శ్రేయస్సు కోరాలని సూచించారు. యువత ముఖ్యంగా నియంత్రణతో ఉండి, పెద్దల మాట వినాలని, ఉత్సాహం ఉన్మాదంగా మారకుండా జాగ్రత్త పడాలని కోరారు.స్వామి ఆశీస్సులతో వెళ్లి, సురక్షితంగా తిరిగి రావాలి. మన గ్రామ గౌరవం మన చేతుల్లోనే ఉంటుంది, అని పెద్దలు పేర్కొన్నారు. భక్తి పథంలో నడుస్తూ ఐక్యతను చాటుకుంటేనే జాతర మహిమ మరింత వెలుగొందు
తుందని తెలిపారు.

కొమ్మాల జాతర భక్తుల ఆనందోత్సాహాలకు వేదికగా నిలవాలని, ప్రతి ప్రభ బండి క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో హోలీ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కలిసి రంగుల హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సాహ భరితమైన నినాదాలు, రంగుల చిలకరింపులు, హర్షధ్వానాల మధ్య నర్సంపేట పట్టణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ జరుపుకునే ఈ రంగుల పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు,

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను ఉత్సాహంగా పాల్గొన్నారు, రంగుల సందడి మధ్య పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

## కొమ్మాల జాతరకు బీజేపీ ప్రభ బండ్లు



**వరంగల్ / నర్సంపేట టౌన్ మార్చి04(విజన్ ఆంధ్ర):** నర్సంపేట పట్టణంలో కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ప్రభ బండిని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీక అన్నారు.బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణంలో ప్రభ బండి ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు సేవ చేయడం తమ భాగ్యంగా భావిస్తున్నామని తెలిపారు. జాతరలో భాగంగా భక్తులకు తాగునీరు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మండల నాయకులు, యువమోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు

### పాల్గొన్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్

**పర్వతగిరి, మార్చి 4 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అధ్వర్యంలో వర్ధన్నపేట శాసన సభ్యులు శ్రీ కే. ఆర్. నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మరియు పార్టీ శ్రేణుల సమక్షములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాతర శ్రీనివాస్ నాయక్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్,ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్,పట్టణ అధ్యక్షులు కుసం రాంచందర్, మండలములోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన హోలీ సంబరాలు





**సంగెం మార్చి 4 విజన్ ఆంధ్ర :** మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాలు సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, యువతి యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ రంగుల్లో మునిగి తేలారు.. పలు కాలనీలు, రోడ్లు రంగుల మాయం అయ్యాయి. ప్రజా ప్రతినిధులు ఒకరికొకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కొమ్మాల జాతరకు కాంగ్రెస్ ప్రభ బండ్లు

### ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి, ఎంపీ బలరాం నాయక్

### కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సందడి

**వరంగల్ / నర్సంపేట టౌన్ మార్చి04(విజన్ ఆంధ్ర) :** గీసుకొండ మండలం కొమ్మాలలో జరిగే శ్రీలక్ష్మీ నరసింహస్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుండి వందలాదిగా కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ ఘనంగా ప్రారంభించారు. భాజాభజంత్రీల నడుమ, కాంగ్రెస్ పార్టీ జెండాలు రెపరెపలాడుతూ ఉత్సాహ భరిత వాతావరణంలో ప్రభ బండ్లు జాతర వైపు ప్రయాణమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... హోలీ పర్వదినం నాటి నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గంతో పాటు వరంగల్ జిల్లాలో ప్రభ బండ్లు కట్టే ఆనవాయితీ అనాదిగా కొనసాగుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నియోజకవర్గంలోని వందలాది గ్రామాల నుండి ప్రభలు కట్టి భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొనడం ఆనందదాయకమని పేర్కొన్నారు.లక్ష్మీనరసింహస్వామి మహిమ అపారమని, ఆయన కరుణాకటాక్షాలతో నర్సంపేట నియోజకవర్గం మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సమర్థంగా అందుతున్నాయని, మరింతగా ప్రజల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తామని



స్పష్టం చేశారు. గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నృత్యాలు చేస్తూ, పార్టీ గీతాలు పాడుతూ జాతర వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. భక్తి, రాజకీయ ఉత్సాహం కలిసిన ఈ ప్రభ బండ్ల యాత్ర నర్సంపేట ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బీఆర్ఎస్ ప్రభ బండికి అగ్నిప్రమాదం

### బాణాసంచా మోతలో చెలరేగిన మంటలు

### అలంకరణ సామగ్రి దగ్ధం

**వరంగల్ / గీసుగొండ మార్చి04(విజన్ ఆంధ్ర) :** కొమ్మాల జాతర సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రభ బండికి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బాణాసంచా కాలుస్తున్న సమయంలో చెలరేగిన మంటలు ప్రభ బండిపై ఉన్న అలంకరణ సామగ్రికి అంటుకోవడంతో కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జాతర కోసం ప్రత్యేకంగా అలంకరించి తీసుకువచ్చిన ప్రభ బండి కొమ్మాల స్టేజ్ నుంచి ఊరేగింపుగా జాతర ప్రాంగణానికి చేరుకుంది. ఈ సమయంలో అక్కడ బాణాసంచా కాలుస్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పిన మంటలు ప్రభ బండిపై ఉన్న ఫ్లెక్సీలు, జెండాలు, లైటింగ్ వైర్లు, ఇతర అలంకరణ వస్తువులకు అంటుకున్నాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ప్రభ బండిపై అమర్చిన ఫర్నీచర్, జెండాలు, విద్యుత్ లైటింగ్ సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. దీంతో అక్కడ ఉన్న భక్తులు, స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే వెంటనే అప్రమత్తమైన స్థానికులు, నిర్వాహకులు కలిసి మంటలను అదుపులోకి తెచ్చారు. జాతరల్లో బాణాసంచా కాల్చేటప్పుడు నిర్వాహకులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం



కాకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు.

# డ్రైనేజీలోనే తాగునీటి పైపులు!

### కాశీబుగ్గలో మురికికాల్వ నిర్మాణం అస్తవ్యస్తం

### పట్టించుకోని అధికారులు

**వరంగల్ / నర్సంపేట టౌన్ మార్చి04(విజన్ ఆంధ్ర):** వరంగల్ మహానగరంలోని కాశీబుగ్గ ఏరియాలో డ్రైనేజీ నిర్మాణం అస్తవ్యస్తంగా చేపడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఆ పనులు కూడా పూర్తిస్థాయిలో చేపట్టకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. అసంపూర్తి నిర్మాణంతో వరద నీటి ముంపు సమస్య ఎలా పరిష్కారమవుతుందని ప్రశ్నిస్తున్నారు. పనులు కూడా నెమ్మదిగా చేపడుతున్నారని, మురికి కాలువలోనే మంచినీటి పైపులైన్ తేలుతుండడం వల్ల ఆందోళన చెందుతున్నారు. పైపు పగిలితే మురికి నీరు లోపలికి వెళ్లకుండా ఉంటుందా? అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

### అసంపూర్తి నిర్మాణంపై అసహనం..

ఈ కాలనీలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణం పూర్తిస్థాయిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు సాగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ కావాలనే పనులు చేస్తున్నాడా? లేదంటే స్థానికులు ఎవరైనా అడ్డుపడుతున్నారా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులంటే ఒక్కరి కోసమో, ఇద్దరి కోసమో చేపట్టరని, ప్రజలందరి క్షేమం కోసం చేపట్టే పనులను అడ్డుకోవడం సరికాదని మండిపడుతున్నారు. అసలు డ్రైనేజీ నిర్మాణం ఎక్కడి వరకు నిర్మించాలని ఆదేశాలు ఉన్నాయని అడిగినా కాంట్రాక్టర్ చెప్పకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### పర్యవేక్షించని అధికారులు!





పనులు మొదలైన నాటి నుంచి వరంగల్ మహానగర పాలక సంస్థకు చెందిన అధికారులు ఎవరూ రాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు ఏస్థాయిలో జరుగుతున్నాయో కూడా పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. వర్షాలు భారీగా కురిసినప్పుడల్లా వరద నీటికి కాలనీ మొత్తం నీట మునుగుతున్న విషయం తెలిసి కూడా డ్రైనేజీ నిర్మాణం పకడ్బందీగా చేపట్టకపోవడం పట్ల అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పనుల తీరును పరిశీలించి, పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

### ఎవరైనా అడ్డుకుంటున్నారా?

### కాంట్రాక్టరే నిర్లక్ష్యం చేస్తున్నారా?

అసలు ఈ పనులు పూర్తిస్థాయిలో జరగకుండా ఎవరైనా అడ్డుకుంటున్నారా? లేదంటే కాంట్రాక్టరే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అంటూ స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బల్దియా అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అదే క్రమంలో పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే నాగరాజుకు పలువురి శుభాకాంక్షలు





**వర్ధన్నపేట, మార్చి 4 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట మండలం, ఇల్లందలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ ఏరియాలో వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం ఎమ్మెల్యే నాగరాజు బర్త్ డే కేక్ కట్ చేసి,ఆ తదుపరి హన్మకొండ వారి వద్దకు వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేశారు. ఎమ్మెల్యే గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షుడు కుల్ల యాకంతం, మండల సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్,సంకినేని గంగా రాజు(ఉప సర్పంచ్ ల్యాబర్తి)లు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

**పర్వతగిరి, మార్చి 4 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లులో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు బుధవారం గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ బిక్షపతి అత్తమ్మ మాసాని పెద్ద శాంతమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థదేహాన్ని సందర్శించి పూలమాలవేసి, అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిమల్ల చిత్తవులు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించి ఆర్థిక సాయం అందించినారు.ఈ కార్య క్రమంలో గడ్డం శంకరయ్య,



సంపత్, తొర్రి కుమారస్వామి, ఉడుతల కృష్ణ, మాసాని భాస్కర్, వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఏనుగల్లు లో కాంగ్రెస్ పార్టీ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు



**పర్వతగిరి, మార్చి 4 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లులో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు బుధవారం గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ మండల అధ్య క్షురాలు మాసాని సువర్ణ బిక్షపతి అత్తమ్మ మాసాని పెద్ద శాంతమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థదేహాన్ని సందర్శించి పూలమాలవేసి, అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిమల్ల చిత్తవులు గారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించి ఆర్థిక సాయం అందించినారు.ఈ కార్యక్రమంలో గడ్డం శంకరయ్య, సంపత్, తొర్రి కుమారస్వామి, ఉడుతల కృష్ణ, మాసాని భాస్కర్, వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా ముదురకోళ్ల నాగరాజు నియామకం






**వరంగల్ /పర్వతగిరి.మార్చి04(విజన్ ఆంధ్ర) :**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా ముదురకోళ్ల నాగరాజు ని నియమించడం జరిగిందని ఉద్యమకారుల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం,ఆత్మగౌరవం,తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు కృషి చేయవలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గొప్ప అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, తోటి ఉద్యమకారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.